# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 160 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 18 - జూన్- 2025


## తెలంగాణకు మరో ఐదు రోజుల పాటు వర్ష సూచన..



## బనకచర్ల ప్రాజెక్టుపై ఎంపీలతో సమావేశం



2

- ముఖ్యఅ అతిథిగా సీఎం రేవంత్?రెడ్డి
- ప్రాజెక్టు కార్యచరణ కోసం ఎంపీలు సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయం
- ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటిపై హక్కులపై ప్రభావం చూపుతుంది.

## గుర్రం పల్లి దళితుల పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి.

### షాద్‌నగర్ ఎసిపిని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



(మరో ఉదయం) :గుర్రం పల్లి దళితుల పై దాడి చేసిన నిందితుల ను ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు లో వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య షాద్ నగర్ ఎసిపిని ఆదేశించారు. దాడికి గురైన రంగారెడ్డి జిల్లా చౌదరి గూడెం మండలం గుర్రంపల్లి దళితులు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో మంగళవారం నాడు హైద్రబాద్ లోని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి దాడి వివరాలను తెలియజేశారు. స్పందించి న చైర్మన్ బక్కి వెంకటయ్య షాద్‌నగర్ ఎసిపి లక్ష్మినారాయణ కు పొన్ చెసి గుర్రం పల్లి దళిత యువకుల పై దాడి చెసిన వారిని అరెస్టు చెసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఇటివల గ్రామంలో జరిగిన బొంద్రాయి ఉత్సవాలలో దళితేతర యువకులు డ్యాన్స్ చెస్తు ఆడ పిల్లలపై పడబొతుంటే అడ్డుకున్న దళిత యువకుడు ప్రవిణ్ ను అడ్డుకొని దాడికి ప్రయత్నించారు. మరుసటి రోజు గ్రామ పంచాయతి వద్ద పొన్ మాట్లాడుతుండగా రజనికాంత్,నవిన్ రెడ్డి,దేవెందర్ గౌడ్ ,హరి ,సందిప్ లు బండ రాయితో దాడి చెస్తుండగా అడ్డుకొని పొయిన ప్రవిణ్ తమ్ముడు శ్రీనివాస్ పై బండ రాయి,బైక్ తో దాడి చేసి చెయి విరగొట్టి హత్యాయత్నం చేశారన్నారు. ఈ సంఘటన పై చౌదరిగూడెం పోలీసులకు పిర్యాదు చేయగా నిందితుల పై కేసు నమోదు చేశారన్నారు.ఎసిపి సైతం గ్రామాన్ని సందర్శించి విచారణ పూర్తి చెసినందను నిందితులకు స్టెషన్ బెయిల్ ఇవ్వకుండా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి దళితులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకుడు ప్రసాద్, పరిగి రమేష్ బాధితులు ప్రవిణ్,శ్రీనివాస్లు లింగని నర్సింలు వీరన్నపేట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారు

- ఉపాధి అవకాశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు కల్పించలేక పోయిందని ప్రశ్నించారు.
- 2025 మార్చిలో 17 వేల మెగా వాట్ల డిమాండ్‌లను సైతం పెంచి విద్యుత్‌కి అంతరాయం లేకుండా అందజేస్తున్నామని
- రైతులకు రూ. 13600 కోట్లు రైతు భరోసా అందించామని



జయశంకర్ భూపాలపల్లి: తెలంగాణ రాష్ట్రాన్ని ఒక పక్క అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం తమ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు డబుల్ బెడ్ రూం ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు కల్పించలేక పోయిందని ప్రశ్నించారు. ఇవాళ(మంగళవారం) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రాన్ని మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. మిగతా..2లో

## ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు: తెలంగాణ పౌరుల కోసం ప్రభుత్వ హెల్ప్‌లైన్!

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

ఆయా దేశాల్లోని తెలంగాణ పౌరుల సహాయార్థం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్లు

అత్యవసర సహాయం కోసం నలుగురు అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు విడుదల



ఢిల్లి : పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, మిగతా..2లో


## అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం, 274 మంది మృతి

విమానం రెండు ఇంజన్లు లేదా విద్యుత్, హైడ్రాలిక్ వ్యవస్థలు విఫలమైనట్లు కొత్త ఆధారాలు

అత్యవసర 'ర్యామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్ఏటీ) పనిచేసినట్లు వెల్లడి

టేకాఫ్ అయిన 32 సెకన్లకే కూలిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8

పక్షులు ఢీకొన్నాయన్న వాదనను తోసిపుచ్చిన నిపుణులు



అహ్మదాబాద్‌లో గత వారం జరిగిన ఘోర ఎయిరిండియా విమాన ప్రమాద దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జూన్ 12న టేకాఫ్ అయిన 32 సెకన్లకే బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం కుప్పకూలి 270 మందికి పైగా మరణించిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు రెండు ఇంజన్లు ఒకేసారి విఫలమవడం లేదా విద్యుత్, హైడ్రాలిక్ వ్యవస్థలు పూర్తిగా మిగతా..2లో

## సీఎం చంద్రబాబు ఇలాకాలో దారుణం.. వైఎస్ జగన్ సంచలన ట్వీట్



2లో..

- కూటమి ప్రభుత్వం పాలన పై తీవ్ర విమర్శలు గుప్పించారు.
- రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా?
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని

అమరావతి : ఏపీలో సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అమానుష ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే.

## జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి
## రాష్ట్రంలో 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'



మిగతాది 2లో

- సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై చర్చ
- తొలిదశ కింద రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు
- మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్కు'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని,

అమరావతి : రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా 2 నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలిదశ కింద రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయటంతో పాటు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు సర్క్యులర్ ఎకానమీపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై

## ప్రతిష్టాత్మకంగా విశాఖలో యోగా డే ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



2లో..

విశాఖలో జరగబోయే యోగాంధ్ర వేడుకలపై మంత్రుల ఉన్నతస్థాయి సమీక్ష

పాల్గొన్న మంత్రులు అనిత, అచ్చెన్న, డీబీవీ స్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్

రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముందుకెళు_న్నామని అన్నారు.

అమరావతి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహించడం నగర వాసుల అదృష్టమని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. నగరంలో ఈ నెల 21న నిర్వహించబోయే యోగాంధ్ర వేడుకలపై మంత్రులు అచ్చెన్నాయుడు, డీబీవీ స్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అధికారులతో వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

## కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఫైర్

- రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు..
- చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.
- కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు.
- అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు.



2లో

తాడేపల్లి : చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు.

## బనకచర్లతో వారికి నష్టం లేదు
## సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్: మంత్రి నిమ్మల

- చంద్రబాబుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యం
- పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై మంత్రి నిమ్మల పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాల పేరిట జలవనరుల శాఖ మంత్రి మంత్రి నిమ్మల
- సీఎం చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేననే భావనతో వ్యవహరించారని



అమరావతి : తెలంగాణలో అంతర్గత రాజకీయ పోరు కోసమే పోలవరం-బనకచర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. నికర జలాల్ని ఈ ప్రాజెక్టు కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వాడట్లేదనే విషయాన్ని ఎగువ రాష్ట్రాలు గ్రహించాలని కోరారు. తెలంగాణ ప్రాజెక్ట్?లు అడ్డుకోవాలనే దురుద్దేశాలు చంద్రబాబుకు, ఏపీ ప్రభుత్వానికి ఎప్పుడూ లేవని తేల్చిచెప్పారు. మిగతా..2లో

## ప్రతిష్టాత్మకంగా విశాఖలో యోగా డే

# – ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

సీఎం చంద్రబాబు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారని 5 లక్షల మంది వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన గిఫ్ట్ యోగా అని, ఇది అందరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. విశాఖలో యోగా దినోత్సవానికి 326 కంపార్ట్‌మెంట్‌లు, 2 వేలకు పైగా సీసీ కెమెరాలను సిద్ధం చేశామని వివరించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అలానే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్ట్, ఓఆర్ఎస్ బాటిల్ ఇవ్వనున్నామని, వర్షం వస్తే ఇబ్బంది లేకుండా ఆంధ్రా యూనివర్శిటీలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విశాఖ వాసులంతా యోగా వేడుకల్లో పాల్గొనాలని మంత్రి అనిత పిలుపునిచ్చారు. యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. యోగా కార్యక్రమానికి 5 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకెళ్తున్నాం. రెండు వేలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అలానే ట్రాఫిక్ సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇంకా నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడుతున్నాం. విశాఖ వాసులు ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిస్తున్నాం.– వంగలపూడి అనిత, హోంమంత్రి విశాఖలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు: ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసేలా నిర్వహిస్తున్న యోగా వేడుకలో అందరూ పాల్గొనాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. ప్రపంచ యోగా దినోత్సవానికి విశాఖలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రవాణా, ఆహార సౌకర్యాలు ప్రణాళిక ప్రకారం సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు

## : తెలంగాణ పౌరుల కోసం ప్రభుత్వ హెల్ప్‌లైన్!

ఆయా దేశాలలో నివసిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన పౌరుల భద్రత, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. వారికి ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా సంప్రదించేందుకు వీలుగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నలుగురు కీలక అధికారులను ప్రత్యేకంగా నియమించింది. వారి ఫోన్ నంబర్లను కూడా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. అత్యవసర పరిస్థితుల్లో లేదా ఏదైనా సమాచారం కోసం తెలంగాణ పౌరులు సంప్రదించాల్సిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి... వందన, ఐఏఎస్ (పీఎస్, రెసిడెంట్ కమిషనర్): ౦91 9871999044, రక్షిత్ నాయక్ (లైజన్ ఆఫీసర్): ౦91 9643723157, జావేద్ హుస్సేన్ (లైజన్ ఆఫీసర్): ౦91 9910014749, సీహెచ్ చక్రవర్తి (పౌర సంబంధాల అధికారి): ౦91 9949351270 నెంబర్లలో సంప్రదించాలని సూచించింది.

## కుప్పంలో మహిళను చెట్టుకు

## కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఫైర్

కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయంలో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు

## తప్పుడు ప్రచారం చేశారు: మల్లు భట్టి విక్రమార్క

ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేసే ప్రజా ప్రతినిధులు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల డిమాండ్ ఉంటే.. 2025 మార్చిలో 17 వేల మెగా వాట్ల డిమాండ్‌లను సైతం పెంచి విద్యుత్‌కి అంతరాయం లేకుండా అందజేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. రూ. 21 వేల కోట్లు రైతు రుణమాఫీని మూడు నెలల్లో జమ చేశామని తెలిపారు. రైతులకు రూ. 13600 కోట్లు రైతు భరోసా అందించామని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం రైతులకు అందిస్తోందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు ఇలాకాలో దారుణం..

## వైఎస్ జగన్ సంచలన ట్వీట్

ఈ ఘటన పై మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పాలన పై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా? సాక్షాత్తు మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమని వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకం.. ఉత్తర్వులు జారీ

తిమ్మ రాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదని కారణంగా అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడని ఆరోపించారు. ఆమె బిడ్డలు రోదిస్తున్న సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి అని వైఎస్ జగన్ మండిపడ్డారు. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయంలో భాగంగా.. మీ పార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారని మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై ఎంపీలతో సమావేశం

హైదరాబాద్ : గోదావరి– బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. ఈ జూన్? 18వ తేదీన (బుధవారం) సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్?రెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్?రెడ్డి, బండి సంజయ్?ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీజేపీ, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి, తను లేఖలు రాసి వారికి తెలియజేశామని చెప్పారు. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటిపై హక్కులపై ప్రభావం చూపుతుంది. అయితే ప్రస్తుతం జల సంఘం వద్ద ఉన్న గోదావరి బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి ఓ సమావేశం ఏర్పాటు చేసి, బనకచర్లపై ఎంపీలు సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయించామని ఉత్తమ్? కుమార్? వెల్లడించారు.

## పల్లా తండ్రి సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. సోమవారం సాయంత్రం విశాఖపట్నం సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్లిన ముఖ్యమంత్రి, ఇటీవల మరణించిన ఆయన తండ్రి పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు... పల్లా సింహాచలం విశాఖ-2 నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రజలకు, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాతృమూర్తి మహాలక్ష్మిని, అన్నయ్య పల్లా శంకర్రావును చంద్రబాబు పరామర్శించారు. ఇటువంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తమ నివాసానికి వచ్చి ఆత్మీయంగా పరామర్శించడం తమ కుటుంబ సభ్యులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చూపిన అభిమానానికి తాము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా తన భావాలను పంచుకున్నారు. ఈ పరామర్శ తమకు కొండంత అండగా నిలిచిందని ఆయన తెలిపారు.

# జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి - రాష్ట్రంలో 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'

మొదటి పేజి తరువాయి

ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్కు'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని సీఎం సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలన్నారు. 11 రంగాలపై దృష్టి: సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు అదనంగా గనులు, చేనేత, పశు సంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా 'స్వచ్ఛత' అవార్డులను వచ్చే ఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలన్నారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి: విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం నగరాలతో పాటు మరో




17 కార్పొరేషన్లలో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని సీఎం సూచించారు. జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు సీఎంకి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు-రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు.

అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు, ఆక్వా, పౌల్ట్రీ రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు. 10 లక్షల మందికి ఉపాధి: రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్ధంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనాకు వచ్చింది. మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చని అంచనా వేశారు. ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉండటంతో పాటు 10000 మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభించి పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుందనే అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవటంతో పాటు కర్బన్ వాయువుల విడుదల తగ్గి, భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చని సమావేశంలో తేల్చారు.

# బనకచర్లతో వారికి నష్టం లేదు

# – సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్

మొదటి పేజి తరువాయి

దిగువ పరివాహక ప్రాంతానికి నదీ జలాల చట్టంలోనే ప్రత్యేక హక్కులున్నా తమ సీఎం చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేననే భావనతో వ్యవహరించారని గుర్తుచేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాల పేరిట జలవనరుల శాఖ మంత్రి మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతి సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాయలసీమ దాహార్తి తీర్చి ఆ ప్రాంత కరవు నివారణ కోసం సముద్రంలో కలిసే 200 టీఎంసీల వృథా నీటిని ఈ ప్రాజెక్టు కోసం వాడుకుంటున్నామని వివరించారు. దీనికి అభ్యంతరాలు పెడుతున్న వారికి తెలంగాణలో అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులకు నిబంధనలు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఎన్నో ప్రాజెక్టులు కేసీఆర్ ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టలేదా? దిగువ రాష్ట్రమైన ఏపీ ప్రయోజనాలు పట్టించుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా అనేక ప్రాజెక్టులు చేపట్టారు. కానీ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న బనకచర్లపై అభ్యంతరాలు చెబుతున్నారు. చంద్రబాబుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యం. అందుకే అనుమతులు లేకుండా చేపట్టిన తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పలేదు' అని నిమ్మల వ్యాఖ్యానించారు.

### పోలవరం - బనకచర్ల వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు

"ప్రతీ ఏటా సముద్రంలో కలిసే 3000ల టీఎంసీల గోదావరి నీటిలో 200 టీఎంసీల నీరు సద్వినియోగం చేసుకోవటం కోసమే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు. దీని వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాలు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియాలి.





గోదావరి వరదల వల్ల వచ్చే నష్టం దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ మాత్రమే భరిస్తోందన్నారు. వరద నష్టం భరిస్తున్న ఏపీకి వరద జలాలను సద్వినియోగం చేసుకోవటం సహజ న్యాయ హక్కు." – నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి 'పోలవరం వద్ద లభ్యమయ్యే వరద జలాలను మాత్రమే బనకచర్ల కోసం సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలి. ఎక్కడా నికర జలాల్ని వాడకుండా వరద జలాల్ని మాత్రమే వాడుకుంటున్నాం. ప్రతీ ఏటా సగటున 100 రోజులు గోదావరికి వరద వస్తున్న చరిత్ర ఆధారంగా 200 టీఎంసీల వరద జలాల్ని మాత్రమే తీసుకుంటున్నాం. ప్రాజెక్టుపై ప్రాథమిక నివేదిక సీడబ్ల్యూసీకి అందచేయడంతో పాటు అన్నీ నిబంధనల ప్రకారమే చేపడుతున్నాం. సీడబ్ల్యూసీ ప్రాథమిక నివేదికకు ఆమోదం తెలిపాకే డీపీఆర్ రూపొందిస్తాం. పర్యావరణ అనుమతులు వచ్చాకే ఈ ప్రాజెక్టుపై ముందుకెళ్తామని' నిమ్మల స్పష్టంచేశారు. "నాటి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్-కేసీఆర్?లు మాట్లాడిన మాటలకు భిన్నంగా ఇప్పుడు బీఆర్ఎస్ నేతల వాదన ఉంది. రాయలసీమను కరువు నుంచి కాపాడాలంటే గోదావరి వరద జలాల తరలింపు ఒక్కటే మార్గం అని కేసీఆర్ చెప్పారు. ఇవాళ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అభ్యంతరం చెప్పడం ఎంతవరకు సమంజసం. తాజా పరిణామాలపై రాయలసీమ బిడ్డనని చెప్పుకునే నాటి సీఎం జగన్ ఎందుకని నోరు మెదపడం లేదు? అధికారం ఉంటే ఒకలా లేకుంటే మరోలా ఉంటారనే ఇద్దరి నేతల ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనం." – నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి తెలంగాణ ఏపీ రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ములాంటి వారని నిమ్మల వివరించారు. తెలంగాణ ప్రాజెక్ట్?లు ఆపాలన్న దురుద్దేశం తమ ప్రభుత్వానికి కానీ చంద్రబాబుకు కానీ అసలే లేదని స్పష్టంచేశారు. 75 శాతం పనులు పూర్తయిన సీతారాంసాగర్ లిఫ్ట్?కు ఇటీవలే అనుమతులు రాలేదా అని ప్రశ్నించారు. దేవాదుల, భీమా ఎత్తిపోతల ఇలా అనేక ప్రాజెక్ట్?లకు చంద్రబాబు సహకరించారని గుర్తుచేశారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారే తప్ప ఎక్కడా అడ్డుకోలేదని మంత్రి చెప్పారు. ఏపీది సహేతుక వాదన : ఈ మేరకు అపెక్స్?లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయని నిమ్మల పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలన్నదే చంద్రబాబు అభిమతమని చెప్పారు. గోదావరి నదికి చిట్ట చివరి రాష్ట్రమైన ఏపీది సహేతుక వాదనని తెలిపారు. గోదావరి జలాలపై ద్వంద్వ వైఖరి అంటూ కేసీఆర్, జగన్ వివిధ సందర్భాల్లో మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. 'మూడు దశల్లో చేపట్టే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టులో మొదటి దశ పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకూ ఉంటుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి 173 టీఎంసీల సామర్థ్యం ఉన్న బొల్లాపల్లి రిజర్వాయర్?ను 6 లిఫ్ట్?ల ద్వారా నింపనున్నాం. చివరిదైన మూడో దశ కింద బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి 3 లిఫ్ట్?లు, 2 టన్నెల్స్ ద్వారా బనకచర్లకు నీటిని తరలించనున్నాం' అని నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం, 274 మంది మృతి

మొదటి పేజి తరువాయి

మొరాయించడమే కారణమని తాజా ఆధారాలు సూచిస్తున్నాయి. ప్రమాద సమయంలో విమానంలో 'ర్యామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్ఏటీ) పనిచేసినట్లు ఆడియో, వీడియో ఫుటేజీల ద్వారా స్పష్టమైంది. రెండు ఇంజన్లు లేదా విద్యుత్, హైడ్రాలిక్ వ్యవస్థలు విఫలమైనప్పుడు ఆర్ఏటీ అత్యవసర విద్యుత్‌ను అందిస్తుంది. ఇంజన్ల శబ్దం లేకపోవడం, ఆర్ఏటీ పనిచేస్తోందన్న దానికి సూచనగా ప్రత్యేక శబ్దం వినిపించడం, విమానం గాల్లో నిలదొక్కుకోలేకపోవడం వంటివి దీనికి బలం చేకూరుస్తున్నాయి. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వ్యక్తి కూడా ఆర్ఏటీ యాక్టివేట్ అయిన శబ్దం విని, అత్యవసర లైట్లు వెలిగినట్లు చెప్పడం గమనార్హం. భారత వైమానిక దళ పైలట్, విమానయాన నిపుణుడు కెప్టెన్ ఎహసాన్ ఖలీద్ మాట్లాడుతూ, "రెండు ఇంజన్లు ఒకేసారి విఫలమై ఉంటాయని వీడియో చూసినప్పుడే అనుమానించాను. పక్షులు ఢీకొట్టడం దాదాపు అసాధ్యం. ఇంజన్లు డిజిటల్‌గా, కచ్చితంగా ఒకేసారి ఆగిపోయాయంటే అది సాఫ్ట్‌వేర్ లోపం లేదా సెన్సార్ల తప్పుడు సిగ్నల్ వల్లే జరిగి ఉండాలి. ఇది విద్యుత్ వైఫల్యం వల్ల సంభవించవచ్చు" అని విశ్లేషించారు. ఎయిర్‌స్పేస్ ప్రొఫెసర్ డాక్టర్ ఆదిత్య పరాంజపే కూడా రెండు ఇంజన్లు ఏకకాలంలో థ్రస్ట్ (ముందుకు నెట్టే శక్తి) కోల్పోయాయని ప్రాథమిక



ఆధారాలు సూచిస్తున్నాయన్నారు. ఒక ఇంజన్ విఫలమైతే సాధారణంగా కనిపించే 'యాయింగ్' (విమానం అటూఇటూ తిరగడం) ఈ ఘటనలో లేదని, ఇది రెండు ఇంజన్లు ఏకకాలంలో దెబ్బతిన్నాయనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ నూతన ఆధారాలతో ప్రమాద కారణాలపై దర్యాప్తు మరింత లోతుగా సాగుతోంది.

### ఆర్ఏటీ పనితీరు కీలక ఆధారాలు

ప్రమాదానికి సంబంధించిన ఆడియో, వీడియో ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించగా, విమానంలో 'ర్యామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్ఏటీ) పనిచేసినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఆర్ఏటీ అనేది ఒక చిన్న ప్రొపెల్లర్ వంటి పరికరం. విమానానికి చెందిన రెండు ఇంజన్లు పనిచేయకపోయినా లేదా విద్యుత్, హైడ్రాలిక్ వ్యవస్థలు పూర్తిగా మొరాయించినా ఇది అత్యవసర పరిస్థితుల్లో దానంతట అదే క్రియాశీలమవుతుంది. ప్రమాద సమయంలో విమానం ఇంజన్ల నుంచి ఎటువంటి భారీ శబ్దం రాలేదని, ఆర్ఏటీ పనిచేస్తున్నప్పుడు వెలువడే ప్రత్యేకమైన పెద్ద శబ్దం మాత్రం ఆడియో రికార్డింగ్‌లో స్పష్టంగా వినిపించిందని నిపుణులు గుర్తించారు. అంతేకాకుండా, విమానం గాల్లో ఎత్తును నిలబెట్టుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతూ, వేగంగా కిందకు పడిపోతున్న దృశ్యాలు వీడియోలో నమోదయ్యాయి. గాలి వేగాన్ని ఉపయోగించుకుని అత్యవసర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఆర్ఏటీ పనిచేసిందంటే, విమానంలోని రెండు ఇంజన్లు ఆగిపోయి ఉండటం, లేదా విద్యుత్ వ్యవస్థ పూర్తిగా విఫలం కావడం, లేదా హైడ్రాలిక్ వ్యవస్థ మొరాయించడం వంటి మూడు ప్రధాన కారణాల్లో ఒకటి జరిగి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మొదట, పక్షులు ఢీకొనడం వల్లే ప్రమాదం జరిగిందని అనుమానించినప్పటికీ, రన్‌వేపై పక్షుల కళేబరాలు ఏవీ లభించకపోవడం, అందుబాటులో ఉన్న రెండు వీడియోల్లోనూ ఇంజన్ల వద్ద మంటలు, నిప్పురవ్వలు, పొగ లేదా శకలాలు కనిపించకపోవడంతో ఆ వాదనను ఇప్పుడు తోసిపుచ్చారు.

# 'కేంద్రం కావాలనే కులగణనను ఆలస్యం చేస్తోంది'

మొదటి పేజి తరువాయి

కుల గణన గురించి ప్రభుత్వ నిర్ణయాలపై తమకు సందేహాలు ఉన్నాయని సచిన్ పైలట్ ఆరోపించారు. దేశవ్యాప్త జనాభా గణనకు రూ.10,000 కోట్లు అవసరమవుతాయని, కానీ కేంద్ర సర్కార్ రూ.574 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కుల గణన అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చాలా ఏళ్లుగా లేవనెత్తుతున్నారని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ బలమైన డిమాండ్ కారణంగా మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించిందని పేర్కొన్నారు.

కులగణనకు డిమాండ్ చేస్తే అర్బన్ నక్సల్స్?గా ముద్ర వేశారు : సచిన్ పైలట్

"కేంద్రం 2027లో కుల గణనను ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే జనాభా గణనకు రూ.10,000 కోట్లు నిధులు అవసరమైతే ప్రభుత్వం రూ.574 కోట్లు మాత్రమే కేటాయించింది. కులగణన అంటే ఒక వ్యక్తి కులం డేటాను సేకరించడం మాత్రమే కాదు. ఆ కుటుంబాల జీవన పరిస్థితులను అర్థం చేసుకోవడం, వారి జీవనోపాధిని గణనీయంగా మెరుగుపరచడానికి విధానాలను రూపొందించడం కులగణన లక్ష్యం. కులగణన గురించి డిమాండ్ చేస్తే బీజేపీ మమ్మల్ని అర్బన్ నక్సల్స్?గా ముద్రవేసింది. ఇప్పుడు దేశ ప్రజల ఆలోచనను గ్రహించి కులగణనకు అంగీకరించింది. జనగణన, కులగణన విషయంలో గందరగోళం, అసంతృప్తి ఉన్నట్లు కనిపిస్తోంది. అందువల్ల ప్రభుత్వం స్పష్టంగా, పారదర్శకంగా కులగణన చేపట్టాలి. దేశంలో నివసిస్తున్న ప్రజల స్థితిని కచ్చితంగా అంచనా వేయడం కులగణన ఉద్దేశ్యం."

– సచిన్ పైలట్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

'కులగణనను రాజకీయం చేయొద్దు'

మహిళా రిజర్వేషన్లలానే కుల గణనను కూడా మోదీ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని పైలట్ విమర్శించారు. ప్రభుత్వం కులగణన రాజకీయం చేయడం మానేసి సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. జాతీయ స్థాయిలో కుల గణన కోసం 'తెలంగాణ మోడల్'ను స్వీకరించాలని సూచించారు. అక్కడ చాలా బాగా కులగణన చేశారన్నారు. కులగణన సర్వేలో ప్రభుత్వ అధికారులను పాల్గొలేదని, ఎన్డీఓలు, సాంకేతిక నిపుణులతో చేయించారని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కుల గణన నిర్వహిస్తామని ప్రజలకు చెబుతోందని, కానీ అధికారిక నోటిఫికేషన్?లో ఈ విషయం లేదన్నారు. "కుల గణన అనేది ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను తెలుసుకోవడానికి మొదటి అడుగు. కానీ మోదీ ప్రభుత్వానికి కుల గణన నిర్వహించాలనే ఉద్దేశ్యం ఉన్నట్లు లేదు. కుల గణన డిమాండ్‌ను లేవనెత్తే వ్యక్తులను అర్బన్ నక్సల్స్ అని బీజేపీ, మోదీ చాలాసార్లు అభివర్ణించారు. కుల గణన నిర్వహించడానికి అనుకూలంగా లేమని మోదీ ప్రభుత్వం పార్లమెంటులో సమాధానం ఇచ్చింది. కానీ భారీ నిరసనల తర్వాత ప్రభుత్వం అకస్మాత్తుగా మా డిమాండ్ ను అంగీకరించి కుల గణన నిర్వహించాలని నిర్ణయించింది" అని సచిన్ పైలట్ విమర్శించారు.

నిరాశతో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం : బీజేపీ

మరోవైపు, కులగణనపై విషయంలో తమపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలపై బీజేపీ స్పందించింది. దేశవ్యాప్తంగా కుల గణనను నిర్వహించాలని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో సమాజంలో విభజనను సృష్టించడం ద్వారా అధికారాన్ని పొందాలనే కాంగ్రెస్ ఆశ విచ్ఛిన్నమవుతోందని కమలం పార్టీ ఆరోపించింది. అందుకే 2027 జనాభా లెక్కలపై కాంగ్రెస్ నిరాశతో తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడింది.

'కాంగ్రెస్ ఎల్లప్పుడూ కులం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోంది'

"కాంగ్రెస్ పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడి సమాజంలో గందరగోళం సృష్టించాలని చూస్తోంది. తద్వారా అధికారాన్ని పొందాలని ఆశిస్తోంది. కాంగ్రెస్ లక్ష్యం నాశనం అవుతుండడం వల్ల అబద్ధాలను వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలలో జనాభా గణనతో పాటు, సామాజిక- ఆర్థిక అంచనా, కుల గణన కూడా నిర్వహిస్తామని స్పష్టంగా ఉంది. కాంగ్రెస్ ఎల్లప్పుడూ కులం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తోంది. కానీ వెనుకబడిన వర్గాల కోసం ఏమీ చేయలేదు. 1951లో కుల గణన ఆపాలని హస్తం పార్టీ నిర్ణయించింది. కాకా కలేకర్, మండల్ కమిషన్ నివేదికను విడుదల చేయడానికి అనుమతించలేదు. " అని బీజేపీ జాతీయ ప్రతినిధి సుధాన్షు త్రివేది ఆరోపించారు. 'సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్' మంత్రంతో, ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ సర్కార్ అన్ని కులాల గుర్తింపు, గౌరవం, అత్యంత వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం జనగణనతో పాటు కులగణన నిర్వహించాలనుకుందని త్రివేది తెలిపారు. అందుకు భిన్నంగా కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు కుల ప్రాతిపదికన సమాజంలో విభజనను సృష్టించడం ద్వారా వారి కుటుంబాల అభ్యున్నతిని మాత్రమే కోరుకుంటున్నారని విమర్శించారు.

# సంపాదకీయం

## చరిత్ర సృష్టించిన దౌత్య విజయం


ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పాలన్న పరమాశయంతో 'పంచశీలాలు' రూపొందించిన దేశం%-% భారత్. దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిన అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ వ్యవహారాల శాఖను తన వద్దనే ఉంచుకొన్నారు. భారతదేశ సంప్రదాయాలు, చరిత్ర, తత్త్వశాస్త్ర విధానాలను విదేశాలకు తెలియజెప్పి సమభావం, పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలతో భారత్ సహజీవనం చేయాలనుకొంటున్నట్లు నెహ్రూ పలు అంతర్జాతీయ వేదికలపై నుంచి చెప్పేవారు. ఇందుకు అనుగుణంగానే ఏ దేశానికీ అనుకూలం కాని తటస్థ వైఖరిని భారతదేశం అనుసరించింది. ఏ కూటమితోనూ పొత్తు కుదుర్చుకోకుండా తటస్థంగా ఉన్న దేశాలే ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించగలవని ప్రధాని నెహ్రూ తరచుగా చెప్పేవారు. తొలుత నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానం విమర్శల పాల్కెంది. అనివార్యంగా సాంకేతిక పరిజ్ఞానం కోసం సోవియెట్ రష్యాతో చెలిమి చేయాల్సి రావడం వల్ల చాలాకాలం అమెరికాలోని అధికార వర్గాలు భారతదేశం పట్ల విరోధభావాన్ని ప్రకటించాయి. అంతేకాకుండా శాంతికి, ప్రజాస్వామ్యానికి మరో రూపం అంటూ పాకిస్థాన్‌ను అమెరికా భుజాలకెత్తుకొని మోసింది. అయితే.. కెన్నెడీ అధ్యక్షుడయ్యాక భారత్ పట్ల అమెరికా వైఖరి క్రమంగా మారింది. భారతదేశం అనుసరించే తటస్థ వైఖరి శక్తివంతమైనదనీ, భారతీయులు ప్రచ్ఛన్నయుద్ధంతో సంబంధం పెట్టుకోకపోయినా శాంతికి, స్వాతంత్య్రానికి బద్ధుల్కె ఉంటారని జాన్.ఎఫ్.కెన్నడీతో సహా నాటి పలువురు దేశాధినేతలు భారత్ విదేశాంగనీతిని కొనియాడారు. నెహ్రూ తర్వాత దేశానికి ప్రధానుల్కెన లాల్‌బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ అదే పథాన్ని అనుసరించారు. ప్రపంచంలోని చిన్న దేశాలు, బలహీన దేశాలు, అభివృద్ధి చెందుతున్న తృతీయ దేశాలు.. తప్పనిసరిగా అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహాయం లేకుండా తమంతట తాముగా అభివృద్ధి చెందలేవు. కాబట్టి ఆనాడు మూడు శక్తివంతమైన పక్షాలుగా విడిపోయి ఉన్న ఉత్తర అమెరికా, యూరప్, సోవియెట్ యూనియన్ల సహాయ సహకారాలు పొందడం అవసరం. అయితే ఏదో ఒక పక్షంలో చేరితే, మిగతా రెండు పక్షాల నుంచి దూరం కావాల్సి వస్తుంది. కాబట్టి, తటస్థంగా ఉన్నప్పుడు ఆ పక్షాల మధ్య పరస్పరం ఉన్న వైరుధ్యాలకు సంబంధం లేకుండా ఈ దేశాలు అందరి సహాయ సహకారాలు పొందవచ్చునని 'పండిట్ నెహ్రూ' చేసిన సూత్రీకరణకు అనేక దేశాలు ఆమోదం తెలిపాయి. పండిట్ నెహ్రూ, నాటి ఈజిప్ట్ ప్రధాని నాసర్, నాటి యుగోస్లేవియా మార్షల్ టిటోల చొరవ కారణంగానే అలీన దేశాల కూటమి ఏర్పడింది. ఆ తర్వాత పలు దశాబ్దాల పాటు కూటమిలోని దేశాలు అన్ని పక్షాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొని, వాటి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో ముందుకెళ్లాయి. నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానానికి సర్వత్రా ఆమోదం లభించింది. మొరార్జీదేశాయ్, ఆ తర్వాత మళ్లీ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, వి.పి. సింగ్, పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి నుంచి నేటి ప్రధాని నరేంద్ర మోదీ వరకు అనుసరించే విదేశాంగ నీతిలో పెద్దగా మార్పులేదు. వారందరూ కూడా నెహ్రూ బాటలోనే తటస్థ వైఖరినే అనుసరించారు. ఆ కారణంగానే నేడు భారత్ అన్ని దేశాలతో సఖ్యమైన ఆర్థిక, వాణిజ్య, దౌత్య సంబంధాలను ఏర్పర్చుకోగలిగింది. కాగా, దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లిన పరిస్థితులలో రాజకీయాలకు అతీతంగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావడం కూడా గతం నుంచి వస్తోంది. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్‌తో యుద్ధం చేయాల్సి వచ్చినపుడు దేశం యావత్తూ ఒక్క గొంతుకగా మారింది. రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావులు దేశ ప్రధానులుగా ఉండగా, యునెటైడ్ నేషన్స్ సదస్సులలో పాల్గొన్న భారత్ దౌత్య బృందానికి నాటి విపక్షనేత వాజపేయి నేతృత్వం వహించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉండగా పాకిస్థాన్‌కు దగ్గరవ్వడానికి కృషి చేసినప్పుడు ఆయనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అలాగే, కార్గిల్ యుద్ధం చేయాల్సి వచ్చినపుడు జాతి అంతా ఒక్కట్కెంది. స్వల్ప విభేదాలు మినహాయిస్తే.. పొరుగుదేశం పాకిస్థాన్ పాల్పడే క్రాస్‌బోర్డర్ టెర్రరిజంను ఖండించడంలో రెండో మాట లేకుండా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వారికి మద్దతు తెలుపుతున్నాయి. తాజాగా, ప్రధాని నరేంద్రమోదీ పహల్గాం ఉదంతంలో 'ఆపరేషన్ సిందూర్' నిర్వహణకు దారితీసిన పరిస్థితులుబీ తదనంతరం మే 10న కాల్పుల విరమణ, ఒకవేళ మళ్లీ పాకిస్థాన్ కనుక భారత్‌లో ఉగ్రవాద చర్యలకు ఊతం ఇస్తే ఏ విధంగా జవాబు చెప్పాలనుకొంటుందో ప్రపంచ దేశాలకు వివరించేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటుచేసిన ఏడు అఖిలపక్షాల బృందాలను 33 దేశాలకు పంపడం.. భారత్ దౌత్యనీతిలో సాధించిన గొప్ప విజయం. ప్రారంభంలో అఖిలపక్ష బృందాల కూర్పులో వివిధ రాజకీయ పార్టీల నడుమ అభిప్రాయబేధాలు పొడసూపినా, ఆ తర్వాత అన్నీ సర్దుకొని ప్రభుత్వం%-%ప్రజలు ఆశించిన లక్ష్యాలు నెరవేరడం విశేషం. భారత అఖిలపక్ష బృందాలు పర్యటించిన దేశాలలో కొన్ని పాకిస్థాన్ పాటపాడేవి కూడా ఉన్నాయి. అయితే, దేశ విభజన నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ పాల్పడుతున్న ఉగ్రవాద చర్యలు, 1999లో కార్గిల్ ఉదంతం, 2001లో భారత పార్లమెంట్‌పై జరిగిన దాడి, కాందహార్ విమాన హైజాక్, 2008లో ముంబయి మారణకాండ మొదలుకొని 'యురి' ఉదంతం, పహల్గాం దుర్ఘటనతో సహా ఎప్పుడెప్పుడు భారత్‌పై పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిందో సమగ్రంగా వివరించారు. ప్రధాని మోదీ ఈ చొరవ చూపడం

## యుద్ధం కాదు... చర్చలే దిక్కు!



ఏ యుద్ధంలోనైనా కనబడే దూకుడే అయిదోరోజుకల్లా ఇజ్రాయెల్%-%ఇరాన్ ఘర్షణలో కనబడుతోంది. ఎవరికెవరూ తీసిపోకుండా క్షిపణులు, బాంబులు యథేచ్ఛగా ప్రయోగిస్తున్నారు. జనావా సాలను గురిచూస్తున్నారు. ప్రత్యర్థుల్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నట్టు ప్రకటించుకుంటున్నారు. ఇజ్రా యెల్ విమానాల బాంబుదాడుల్లో 406 మంది ఇరాన్ పౌరులు మరణించగా, 654 మంది గాయపడ్డారని వాషింగ్టన్‌లోని మానవహక్కుల కార్యకర్తలు ప్రకటించారు. అటు రాజధాని టెల్ అవీవ్‌తో పాటు పలు నగరాలపై ఇరాన్ సాగించిన క్షిపణి దాడులకు ఇజ్రాయెల్‌లో 14 మంది మర ణించగా, 390 మంది గాయపడ్డారని అక్కడి సైన్యం తెలియజేసింది. తొలుత అణుకేంద్రాలపై దాడులు చేశామన్న ఇజ్రాయెల్ రెండోరోజు నుంచి నగరాలూ, పట్టణాలూ లక్ష్యంగా చేసుకుని బాంబులు ప్రయోగిస్తోంది. తయారీరంగ పరిశ్రమలనూ, ఎలక్ట్రానిక్ పరిశ్రమలనూ, పోలీస్ స్టేషన్లనూ, మౌలిక సదుపాయాలనూ ధ్వంసం చేస్తోంది. ఒక్క తెహ్రాన్‌లోనే శని ఆదివారాల్లో 250 లక్ష్యాలను దెబ్బతీశామని చెబుతోంది. దక్షిణ ఇరాన్‌లోని ప్రపంచంలోనే అతి పెద్ద సహజవాయు క్షేత్రాన్ని, తెహ్రాన్ వెలుపల ఒక చమురు డిపోను ఇజ్రాయెల్ సైన్యాలు పేల్చివేశాయి. అణ్వస్త్రాల తయారీకి ఇరాన్ చేరువలో ఉన్నదని, అందుకే దాడులకు దిగామని ఇజ్రాయెల్ ఇస్తున్న సంజాయిషీ బూటకం. వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అది శుద్ధిచేసిన యురే నియం నిల్వలు ఉంచుకున్నా, బాంబు తయారీకి దరిదాపుల్లో లేదని సాక్షాత్తూ అమెరికా ఇంటెలి జెన్స్ చీఫ్ తులసీ గబ్బార్డ్ కొన్ని వారాల క్రితం తెలిపారు. అణు ఒప్పందం గురించి అమెరికా%-% ఇరాన్‌ల మధ్య చర్చలు సాగుతుండగానే హఠాత్తుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు ఆరోపణ ఎందుకు చేసినట్టు? ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను అడ్డు తప్పించటానికి ఆ దేశంలో రసాయన ఆయుధాలున్నాయని కపట నాటకమాడిన అమెరికా అడుగుజాడల్లో ఇజ్రాయెల్ నడుస్తోంది. ఆ సాకుతో సద్దాంను తప్పించి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్ఠిద్దామని అప్పట్లో అమెరికా, నాటో దేశాలు భావించాయి. కానీ జరిగిందంతా వేరు. రసాయన ఆయుధాల జాడలేదు సరిగదా... ఉగ్రవాదం మరింతగా విజృంభించింది. ఇప్పటికీ ఇరాక్ కుదుట పడలేదు. అఫ్గాన్, లిబియా, యెమెన్, సిరియాలు సైతం అదే దుఃస్థితిలో ఉన్నాయి. ప్రధాని నెతన్యాహూ రెండు లక్ష్యాలతో ఇరాన్‌పై విరుచుకుపడ్డారు. మతాచార్యుడు ఖమేనీ కనుసన్నల్లోని పాలకవ్యవస్థను పడగొట్టి అక్కడ తమకు అనుకూలమైన ప్రభుత్వం ప్రతిష్ఠించటం అందులో ఒకటైతే, రెండోది స్వదేశంలో తాను కోల్పోయిన పరువు తిరిగి పొందటం. అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసినా ఇరాన్‌లో తమకు అనుకూలమైన వారిని ప్రతిష్ఠించటం అసాధ్యం. ఆ రోజులు పోయాయి. 1970వ దశకం వరకూ ఇరాన్‌ను పాలించిన షా రెజాపెహ్లవీ వంటి అమెరికా కీలుబొమ్మ ఆ దేశంలో కొత్తగా పుట్టుకొచ్చే అవకాశం లేదు. ఇరాన్ ప్రతిఘటిస్తున్న తీరు చూస్తే నెతన్యాహూ రెండో లక్ష్యం కూడా నెరవేరే అవకాశం కనబడటం లేదు. పాలస్తీనాలో దిక్కూ మొక్కూలేని నిస్సహాయ పౌరులపై అమెరికా సరఫరా చేసిన మారణా యుధాలతో విరుచుకుపడటం వేరు. ఇప్పుడు ఇరాన్ జోలికి పోవటం వేరు. ఇరాన్ పౌరులకు తమ ప్రభుత్వంపై ఎంతైనా వ్యతిరేకత ఉండొచ్చుగానీ, కొన్ని దశాబ్దాలుగా వారంతా నిత్యం యుద్ధ రంగంలోనే ఉన్నారు. ఇప్పుడంటే సౌదీతో ఒక మేరకు స్నేహసంబంధాలు ఏర్పడ్డాయిగానీ ఆ దేశం కూడా ఇరాన్‌పై కత్తికట్టినదే. గతంలో ఇరాక్‌తో వైరం ఏర్పడినప్పుడు వరసగా పదేళ్లపాటు యుద్ధం సాగించిన దేశం ఇరాన్. ఎంతగా అమెరికా మద్దతున్నా ఈ మాదిరి సుదీర్ఘ యుద్ధాన్ని ఇజ్రాయెల్ ఆర్థికవ్యవస్థ తట్టుకోవటం అసాధ్యం. ఆ మాటకొస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థే అంతటి మహాయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరిట పలు దేశాల్లో నాటో కూటమితో కలిసి సాగించిన యుద్ధాల పర్యవసానంగా ఇప్పటికే అమెరికా నిండా మునిగింది. దాని ప్రస్తుత రుణం 36 లక్షల కోట్ల డాలర్లు. ఆర్థికవ్యవస్థకొచ్చే ఆదాయంలో సింహ భాగం దానిపై వడ్డీలకే ఖర్చవుతోంది. ఇజ్రాయెల్‌కు వత్తాసుగా ఇరాన్‌తో వైరం పెట్టుకుంటే ఆ సుదీర్ఘ పోరు మరో పదిలక్షల కోట్ల డాలర్లను ఆవిరిచేస్తుంది. తాను అధికారంలోకొస్తే 'అనవసర యుద్ధాల' నుంచి అమెరికాను తప్పిస్తానని, ఒక్క సైనికుడు కూడా విదేశీగడ్డపై ఉండే అవసరం రాదని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఊదరగొట్టారు. అందుకే 'ఇజ్రాయెల్ జోలికెళ్తే ఖబడ్దార్' అంటూ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించటాన్ని స్వపక్షంలో అత్యధికులు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికీ మించిపోయింది లేదు. అణు చర్చలకు సిద్ధమంటోంది ఇరాన్. కాకపోతే ఇజ్రాయెల్ వద్ద పుష్కలంగా అణ్వాయుధాలుండగా... పౌర అవసరాలకు సైతం యురేనియం వాడకాన్ని అను మతించబోమనటం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అంటున్నది. నిజానికి ఒబామా హయాంలో అమెరికా ఆ వెసులుబాటు ఇవ్వటం వల్లనే 2015లో అణు ఒప్పందం సాకారమైంది. క్రితంసారి ఏలుబడిలో ట్రంప్ ఆ ఒప్పందాన్ని కాలరాశారు. ఇజ్రాయెల్ సృష్టించిన ఈ ఊబి నుంచి బయటపడాలంటే ఇప్పటికీ ట్రంప్‌కు ఆ ఒప్పందమే దిక్కు. ఈ నాలుగు రోజుల్లో డాలర్ విలువ పదిశాతం తరిగిపోయింది. ఇరాన్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి సాయపడతామని జర్మనీ విదేశాంగమంత్రి యోహాన్ వాదెపుల్ ముందుకొచ్చారు. అందుకు సిద్ధపడటమే అమెరికా ముందున్న ఏకైక మార్గం. కాదంటే ఇవాళ పశ్చిమాసియా కావొచ్చుగానీ... రేపు ప్రపంచమే పెను సంక్షోభంలో పడుతుంది. అప్పుడు ఆర్థిక పతనం నుంచి అమెరికాను ఎవరూ కాపాడలేరు.

## రగులుతున్న పశ్చిమాసియా... ప్రపంచంపై పెను ప్రభావం!



ఇరాన్ ఇంతకాలం హమాస్, హెజ్బొల్లా వంటి ప్రాంతీయ శక్తులను ఇజ్రాయెల్ పైకి ఎగదోసేది. ఇప్పుడు ఇజ్రాయెల్ నేరుగా ఇరాన్‌పై దాడికి దిగింది. రెండు దేశాలూ డ్రోన్లు, క్షిపణులతో దాడులు, ప్రతిదాడులు చేసుకుంటున్నాయి. ఇరాన్ ఇంతకాలం హమాస్, హెజ్బొల్లా వంటి ప్రాంతీయ శక్తులను ఇజ్రాయెల్ పైకి ఎగదోసేది. ఇప్పుడు ఇజ్రాయెల్ నేరుగా ఇరాన్‌పై దాడికి దిగింది. రెండు దేశాలూ డ్రోన్లు, క్షిపణులతో దాడులు, ప్రతిదాడులు చేసుకుంటున్నాయి. ఇది పశ్చిమాసియాతోపాటు మిగతా ప్రపంచంపైనా తీవ్ర ప్రభావం చూపకమానదు. ఇరాన్-ఇజ్రాయెల్ వైరానికి 1979లోనే బీజం పడింది. ఆ ఏడాది ఇరాన్‌లో మతశక్తుల నాయకత్వంలో విప్లవం సంభవించింది. అయతుల్లా ఖొమైనీ సారథ్యంలోని ఇరాన్ మత పాలకులు ఇజ్రాయెల్‌ను జియోనిస్టు శత్రువుగా ప్రకటించారు. ఆ తర్వాత లెబనాన్‌లో హెజ్బొల్లా, గాజాలో హమాస్‌కు ఇరాన్ మద్దతునిచ్చి ఇజ్రాయెల్‌పై పోరుకు ఉసిగొల్పింది. ఇజ్రాయెల్‌కు అమెరికా, నాటో కూటమి పూర్తి మద్దతు ఇస్తూ వచ్చాయి. 2024 ఏప్రిల్‌లో సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబారి కార్యాలయంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్స్ అధికారులు హతమయ్యారు. ఇరాన్ అక్టోబరులో ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్లతో ప్రతిదాడి చేసింది. తాజాగా ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. ప్రతిగా ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌లోని నగరాలపై దాడి చేసినా, ప్రాణనష్టం తక్కువే. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు, ఇంధన మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకున్న ఇరాన్ బాలిస్టిక్ మిసైళ్లు గణనీయమైన నష్టాన్ని కలిగించినట్లు తెలుస్తోంది. మరోవైపు, అణ్వాయుధ నిరోధ ఒప్పందం (ఎన్‌పీటీ) నుంచి ఉపసంహరించుకునే దిశగా ఇరాన్ యోచిస్తోంది.

### పరిస్థితి ముదిరే అవకాశం

ఇరాన్-ఇజ్రాయెల్ పోరు ప్రభావం పశ్చిమాసియాకు మాత్రమే పరిమితం కాలేదు. మిగతా ప్రపంచంపై కూడా ఆర్థిక, రాజకీయ ప్రభావాన్ని కనబరుస్తోంది.ఇరాన్ తీరంలోని హొర్ముజ్ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు వాణిజ్యంలో అత్యధిక భాగం నడుస్తోంది. ఈ జలసంధి బందయితే చమురు నౌకల రాకపోకలు స్తంభించిపోయి ప్రపంచార్థికం దెబ్బతింటుంది. ముఖ్యంగా లెబనాన్, ఇరాక్, సిరియాలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఇజ్రాయెల్, ఇరాన్‌లకూ ఆర్థికంగా పెనునష్టం కలిగిస్తుంది. ఇజ్రాయెల్ ఆర్థిక వ్యవస్థ 2025లో మూడు శాతం వృద్ధిరేటు సాధిస్తుందని మొదట్లో అంచనా వేసినా, ప్రస్తుత పోరు ఆగకపోతే ఆ అంచనా తప్పిపోతుంది. ఇప్పటికే ఆంక్షలతో సతమతమవుతున్న ఇరాన్‌కు తాజా పరిణామాలతో చమురు ఎగుమతులు నిలిచిపోతే ద్రవ్యోల్బణం కట్టు తప్పుతుంది. అది రాజకీయ అస్థిరతకు దారితీయకమానదు. అమెరికా చొరవతో గతంలో కుదిరిన అబ్రహాం ఒప్పందాల అమలుకు యుద్ధ పరిస్థితులు అవరోధంగా మారనున్నాయి. తాజాగా అమెరికా-ఇరాన్‌ల మధ్య జరగాల్సిన అణు చర్చలు పట్టాలు తప్పాయి. చర్చల నుంచి వైదొలగుతామనీ, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ)తో మాత్రమే సంబంధాలు కొనసాగిస్తామని ఇరాన్ హెచ్చరించింది. దారికి రాకపోతే ఇరాన్‌పై మరింత తీవ్రంగా దాడులు జరుగుతాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. వెంటనే అణు ఒప్పందం కుదుర్చుకోవడం మంచిదని హితవు పలికారు. ఇజ్రాయెల్ దాడులను విమర్శించిన రష్యా, చైనాలు ఇరాన్‌కు ఆయుధ, సాంకేతిక, దౌత్య సహాయాల్ని అందించి, ప్రత్యామ్నాయ సైనిక కూటములలో చేరాల్సిందిగా ప్రతిపాదించవచ్చు. ఇరాన్-ఇజ్రాయెల్ పోరులో ప్రధాన దేశాలు జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితి మరింత ముదరవచ్చు.

### భారతదేశానికి నష్టదాయకం

పశ్చిమాసియా నుంచి వచ్చే చమురు సరఫరాలపై భారత ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. ఈ దేశాల్లోని భారతీయ కార్మికులు, నిపుణులు జమచేసే విదేశ మారక ద్రవ్యం ఇండియాకు ఎంతో ప్రయోజనకరం. పశ్చిమాసియాతో భారత్‌కు సైనిక వ్యూహపరమైన ప్రయోజనాలూ ఉన్నాయి. అందువల్ల ఇరాన్-ఇజ్రాయెల్ పోరు దీర్ఘకాలం కొనసాగడం భారత్‌కు నష్టదాయకమే. చమురు సరఫరా స్తంభిస్తే ఇండియాలో ధరలు పెరిగిపోతాయి. రవాణా, పారిశ్రామికోత్పత్తి దెబ్బతింటాయి. ఎరువుల కొరతతో ఆహారోత్పత్తి తగ్గే ప్రమాదం ఉంది. ఇండియాకు ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతికపరంగా పొత్తు ఉంది. ఇరాన్‌లో చాబహార్ రేవును అభివృద్ధి చేయడం ద్వారా మధ్యాసియాతో రవాణా అనుసంధానం ఏర్పరచుకోవడానికి భారత్ కృషిచేస్తోంది. అందుకని ఇరాన్, ఇజ్రాయెల్‌లలో ఎటువైపూ మొగ్గలేని పరిస్థితి నెలకొంది. దౌత్యమార్గాల్లో పోరు విరమణకు ప్రయత్నాలు చేయడం మినహా మార్గాంతరం లేదు. పశ్చిమాసియాలో సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే, అక్కడున్న భారతీయ కార్మికులు, నిపుణుల భద్రత, వారు స్వదేశానికి పంపే మొత్తాలూ అనిశ్చితిలో పడతాయి.

అంతర్జాతీయ సమీకరణాల్లో మార్పులు

ప్రస్తుతం నడుస్తున్న యుద్ధం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్యే సాగుతుందా, ఇతర శక్తులూ జోక్యం చేసుకుంటాయా అన్నది త్వరలో తేలిపోతుంది. ఇజ్రాయెల్ దాడుల వల్ల ఇరాన్ బాగా బలహీనపడింది. కాబట్టి హమాస్, హెజ్బొల్లా, హూతీలను అది ఉసిగొల్పగలదా అనేది అనుమానమే. పశ్చిమాసియాలో ఇరాన్ మద్దతుతో నడిచే ప్రభుత్వాలు, సంస్థలు పడిపోతుంటే అమెరికా మద్దతు గల దేశాల బలం పెరుగుతోందని అమెరికన్ విశ్లేషకుడు ఎడ్ హుసేన్ వ్యాఖ్యానించారు. తాజా దాడులతో ఇరాన్ సైనిక పాటవాన్ని దెబ్బతీయడమే కాకుండా అక్కడి మత పాలకులపై తిరుగుబాటును ప్రేరేపించడమూ ఇజ్రాయెల్ వ్యూహంలో భాగమేనన్నది మరో అమెరికన్ నిపుణుడు స్టీవెన్ కుక్ అంచనా. ఇరాన్ నేరుగా అమెరికా స్థావరాలపై దాడి చేస్తే తప్ప, అగ్రరాజ్యం ప్రత్యక్షంగా సైనిక జోక్యం చేసుకోదని మరో అమెరికన్ ప్రతినిధి ఎలియట్ అబ్రామ్స్ చెబుతున్నారు. ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియాలో ఇరాన్ పలుకుబడి క్షీణిస్తుంది. ఫలితంగా ప్రాంతీయ, అంతర్జాతీయ సమీకరణలలో మార్పు రానుంది. పరస్పర అపనమ్మకాలు ముదిరిన నేపథ్యంలో అంతర్జాతీయ సంధి యత్నాలు ఏ మేరకు సఫలమవుతాయన్నది ప్రశ్న. భారతదేశానికి ఇరాన్, ఇజ్రాయెల్‌లు రెండింటితో సత్సంబంధాలు ఉన్నందువల్ల మధ్యవర్తిత్వం వహించగల స్థితిలో ఉంది. ఇలాంటి కృషి అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను ఇనుమడింపజేయగలదు.

## ఒక్క సవాలుకైనా నిలవాలి గదా?



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తన మంత్రులు ఒకటి కాకుంటే ఒక సవాలుకైనా నిలవగలరేమోనని గత ఏడాది కాలంగా ఎదురుచూస్తుండగా వారు ఇంతవరకు ఏ ఒక్కదానికీ నిలవడం లేదు. ప్రతిపక్షాల సవాళ్లకే కాదు, స్వయంగా తాము విసిరే సవాళ్లపై కూడా బహిరంగ చర్చకు రమ్మన్నా ముందుకు రాకపోవడం గమనించదగ్గది. అందువల్ల, తాము ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల కలుగుతున్న అప్రతిష్ట ఒకటి కాగా, చర్చకు నిలవలేని సవాళ్లు తాము విసరడం, ఇతరుల సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందుకువచ్చే ధైర్యం చేయలేకపోవడంతో మరింత అప్రతిష్టకు గురవుతున్నారు. వాస్తవానికి రాజకీయవాదుల సవాళ్లు, ప్రతిసవాళ్లకు, బహిరంగ చర్చకు సిద్ధమా? తేదీ, సమయం, స్థలం చెప్పండి? మధ్యవర్తుల పేర్లు సూచించండి తరహా మాటలకు విలువ లేకుండాపోయింది. ఒకప్పుడు అసలు ఇటువంటి సవాళ్లు ఉండేవి కావు. ఉన్నా అతి అరుదుగా. అందుకు కారణం అప్పటి రాజకీయాలు, నాయకుల స్థాయి వేరు. ఆ కారణంగా ఎవరైనా ఆ విధంగా మాట్లాడితే ప్రజలు ఆసక్తిగా వినేవారు. నిజంగానే చర్చ జరుగుతుందేమో, ఎవరేమంటారో, ఏమి విషయాలు బయటకు వస్తాయో, వివాదం ఎట్లా తేలుతుందో అనుకొని ఎదురుచూసేవారు. అటువంటి చర్చలు ఎన్నడూ జరగలేదు. అయినప్పటికీ ఆయా నాయకుల పట్ల ప్రజలకు గౌరవం తగ్గలేదు. ఆ నాయకుల వ్యవహరణాస్థాయి ఆ విధంగా ఉండేది. కాలం గడిచిన కొద్దీ ప్రజలకు నాయకుల పట్ల దృష్టి మారింది.గౌరవ విశ్వాసాలు పోతున్నాయి. అందుకు కారణం నాయకులు ఒకవైపు తమ అసమర్థ పాలనతో, ఇంకొకవైపు హామీలను అమలు చేయకపోవడంతో, మరొకవైపు వ్యక్తిగతమైన తీరుతెన్నులతో ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకుంటుండటం. ఆ విధంగా గౌరవ విశ్వాసాలను కోల్పోయే వారి సవాళ్లకు మాత్రం విలువ ఎట్లా ఉంటుంది? వారు చేసే సవాళ్లకు ఉండదు, ఇతరుల సవాళ్లకు తాము

నిలవగలరని కూడా ప్రజలు భావించరు. ప్రస్తుతం జరుగుతున్నది అదే.

ఇందులో గమనించవలసిన ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పడి తొమ్మిదిన్నర సంవత్సరాలపాటు కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పాలించినప్పుడు ప్రతిపక్షాల నుంచి కొన్ని విమర్శలైతే వచ్చాయి గానీ బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ సవాళ్లు అంతగా వినరాలేదు. వచ్చినా బలహీనంగా, మొక్కుబడి కోసం అన్నట్లు. అందుకు రెండు కారణాలున్నాయి. ఒకటి, అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అమలైనవి చాలా ఉండగా, కానివి తక్కువ అవటం. రెండు, అసలు హామీ ఇవ్వకపోయినా ఎంతో భారీ పథకాలు అనేకం అమలుకు తెచ్చి ప్రజలను ఆశ్చర్యపరచడం. ఆ విధంగా ప్రతిపక్షాలకు ప్రభుత్వంపై సవాళ్లు విసిరే ఆస్కారం లేకుండాపోయింది. ఎవరైనా వేసినప్పటికీ పైన అన్నట్లు బలహీనంగా. అంతిమంగా, ప్రజలు విశ్వసించే పరిస్థితీ లేదు. అటువంటి స్థితిలో బీఆర్ఎస్ ఎందుకు ఓడిందన్నది తప్పకుండా ప్రశ్నే. అందు గురించి చాలా చర్చలు జరిగాయి. వాటన్నింటి సారాంశాన్ని ఒక్క వాక్యంలో చెప్పాలంటే, అప్పటి పాలనలో స్వల్పస్థాయిలోనైనా కొన్ని పొరపాట్లు జరగగా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మితిమీరిన హామీలు ప్రజలను, ముఖ్యంగా గ్రామీణులను, వారి పేదరికం మూలంగా ఆకర్షించాయి. ఆ తరహా హామీల అమలు సాధ్యాసాధ్యాలను హైదరాబాద్ నగర ప్రజల వలె గ్రామీణులు అంచనా వేయలేకపోయారు. దానితో హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలలో వచ్చిన కాంగ్రెస్ అనుకూల ఫలితాలే ఇక్కడా కనిపించాయి. ఈ మాట జనాంతికంగా కాంగ్రెస్‌వారు కూడా అంగీకరిస్తున్నదే. ఆ విధంగా ఎన్నికలైతే గెలిచారు గానీ, హామీలు, వాటి అమలు, అందు గురించిన సవాళ్లూ ప్రతిసవాళ్ల దశ ఆ తర్వాత సుమారు ఆరు నెలలు గడిచినప్పటి నుంచి మొదలైంది. ఇక్కడ చర్చిస్తున్నది ఈ దశ గురించే. బీఆర్ఎస్ పాలనాకాలంలో తొమ్మిదిన్నర ఏండ్లపాటు లేనన్ని సవాళ్లు ప్రతిసవాళ్లు కాంగ్రెస్ ఏడాదిన్నరలోనే ఎందుకు తలెత్తుతున్నాయన్నది ప్రాథమికమైన ప్రశ్న. అందుకు జవాబును కనుగొంటే ఇతర ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి. ఇన్నిన్ని సవాళ్లు, ప్రతిసవాళ్లు ఏడాదిన్నరలోనే ఎందుకు వస్తున్నాయంటే, ప్రభుత్వం తన హామీలను అమలు చేయలేకపోతున్నది. పైగా తన వైఫల్యానికి నెపాలు గత ప్రభుత్వంపై వేస్తున్నది. అదే అన్నింటికి మూలం. అమలు వంద రోజుల్లోనే చేయగలమని ఆరంభించినవారు ఆ వంద రోజులు గడిచినాక వాయిదా వేయటాలు మొదలుపెట్టారు. వాయిదాల ప్రకారం ఎదురుచూసిన ప్రజలు విసుగెత్తటంతో, చేయకుండానే చేశామంటూ బుకాయించటం సాగించారు. కొన్నింటికైతే అసలు జోలికి పోవడం లేదు. కొన్నింటిని మొదట ప్రకటించిన దానికన్నా కుదించివేశారు. కొన్నింటిని ఒక మేర చేసి పూర్తిగా చేశామనే వాదనలు మొదలుపెట్టారు. కొన్ని అబద్ధాలను మళ్లీ మళ్లీ చెప్తూ, అవి నిజమని ప్రజలు నమ్మగలరనే భ్రమలకు లోనయ్యారు. ఆ విధంగా తాము సృష్టించుకున్న ఊబిలో తామే చిక్కుకుని,

## నూతన కమిషనర్ గారిని
# కలిసిన పట్టణ టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా : గిద్దలూరు నగర పంచాయతీ నూతన కమిషనర్ రమణ బాబు గారిని గిద్దలూరు శాసనసభ్యులు గౌ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి అదేశలమేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ షానీషా వలి ఆధ్వర్యంలో పట్టణ టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన కమిషనర్ గారి కార్యాలయంలో కలిసి ఆయనను పూలమాల శాలువాతో సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సహాయ సత్కారాలు అందించాలని కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బునబోయిన చంద్రశేఖర్ యాదవ్, టెక్సమో నాగేశ్వరరావు, బిల్లా రమేష్, గర్రె సుబ్బారావు, షేక్షావలి మరియు టీడీపీ నాయకులు పందిటి రజిని, జిల్లెల్ల సంపత్ కుమార్ రెడ్డి, బోయల కిషోర్ కుమార్,యస్ సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియలు, గిద్దలూరు మద్దిలేటి, రాష్ట్ర ఐటీడీపి కార్యదర్శి దూదేకుల దస్తగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్యావంతులుగా సత్తా చాటాలి

– తల్లికి వందనంతో పేదలకు అండగా ప్రభుత్వం

– టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్







నంద్యాల. : విద్యార్థి దశలో విద్యార్థులు తమ చుట్టూ ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యావంతులుగా సత్తా చాటాలని ఎస్పీజీ హైస్కూల్ పూర్వ విద్యార్థి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్పిజి హైస్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవలత అధ్యక్షతన జరిగింది. పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాఠశాల చైర్మన్ ఎం జ్యోతి, పాఠశాల పూర్వ విద్యార్థిగా ఏవిఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మన్నే కృపాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్పిజి హైస్కూల్ లో తాను చదువుకునే సమయంలో ఇందిర అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకుతో అప్పట్లో నంద్యాలకు పేరు ప్రఖ్యాతలు తేవడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన కుటుంబాల్లోని చదువుకునే పిల్లలందరికీ, ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ద్వారా తల్లుల అకౌంట్లలో కి డబ్బును జమ చేసి విద్యారంగ పక్షపాత ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యారంగంలో ఎస్పీజీ హై స్కూల్ కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని ఏవిఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మాజీ కౌన్సిలర్ కృపాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని, వారి కుటుంబాలకు అండగా, సమాజాభివృద్ధిలో భాగస్వాములై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతన బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అతిసార సాధారణ జీర్ణ వ్యవస్థ సమస్య మాత్రమే



సత్యవేడు జూన్ 17, అతిసారం సాధారణ జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్య మాత్రమేనని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు.మంగళవారం అతిసార వ్యాధి నియంత్రణ కార్యక్రమంపై గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఇందులో ఒక వ్యక్తి సాధారణం కంటే ఎక్కువసార్లు, వదులుగా, నీళ్ళలాంటి మలం విసర్జన చేస్తానన్నారు.ముఖ్యంగా నీళ్ళలాంటి మలం,కడుపు నొప్పి,తిమ్మిరి,వాంతులు (కొన్నిసార్లు),నిర్జలీకరణ వంటివి అతిసార లక్షణాలని ఆయన వివరించారు.అతిసారం రావడానికి అనేక కారణాలు ఉందన్నారు.వీటిలో వైరల్,బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లుతో పాటు కొన్ని ఆహారాలకు అలర్జీ ఉంటుందన్నారు. అతిసారం వచ్చినప్పుడు,ఎక్కువ నీళ్ళు తాగడం,ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణాలు తీసుకోవడం ద్వారా నిర్జలీకరణాన్ని నివారించుకోవచ్చును అన్నారు.ఈ నేపథ్యంలో జూన్ 16వ తేదీ నుంచి జూలై 31 వరకు స్టాప్ డయారియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఇందులో ప్రధానంగా అతిసార వ్యాధి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ ఎంపీహెచ్ఈవో సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి,స్టాఫ్ నర్స్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,ఏఎన్ఎం ఝాన్సీ,ఆశా వర్కర్లు గౌరీ,మునికుమారి,లత తదితరులు పాల్గొన్నారు.


## 22న విజయవాడలో జరిగే
# వాల్మీకి బోయల సమావేశానికి కదలిరండి.

ఏ పి వి బి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ పిలుపు



ఆలూరు : వాల్మీకి బోయలను ఎస్టీ లో చేర్పించకుండా కాలయాపన చేస్తున్నటువంటి నాయకులు తమ మొండి వైఖరిని మార్చుకుని మోసపోతున్న వాల్మీకి బోయ జాతిని ఎస్టీ జాబితాలోకి చేర్పించాలనే డిమాండ్ తో ఈనెల 22న ఆదివారం నాడు విజయవాడలో శ్రీ మహర్షి వాల్మీకి భవనం నందు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏ పి వి బి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్రంలో వాల్మీకి సహోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మనం ఎస్టీ రిజర్వేషన్ ను సాధించుకొనుటకు రాజకీయ పార్టీలకు అతీతంగా,,సంఘాలకు అతీతంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు లు మరియు వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్లు ,ఫెడరేషన్ డైరెక్టర్లు,వాల్మీకి సంఘాల సీనియర్ నాయకులు, ఎస్టీ ఉద్యమకారులు,మహిళలు,యువకులు తమ విలువైన సలహా, సూచనాలనుఇచ్చి ఎస్టీ ఉద్యమానికి తోడ్పడలాని రాష్ట్ర వాల్మీకి సహోదరులందరిని ఆహ్వానిస్తున్నా ఏ పి వి బి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్.

# కార్తికేయునికి షష్ఠి పూజలు



మద్దికేర :- మండలకేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి షష్ఠి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు విజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ షష్ఠి ని పురస్కరించుకొని అర్చకుల బృందం వేకువ ఝామున నే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకం, విభూది, కుంకుమ, చందనాల తొ అభిషేకాదులు నిర్వహించామన్నారు. తమలపాకులతొ పూజ చేసి, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసామన్నారు. గంధపుష్ప ధూపదీప నైవేధ్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించామన్నారు. షష్ఠి సందర్భంగా వివిధ గ్రామాలనుండి భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి ముడుపులు, కానుకలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారు. దాతల సహాయంతో భక్తులకు అన్నప్రసాదం వితరణ గావించారు.

# ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం




కర్నూలు : న్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి నాగరాముడు, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విమర్శించారు మంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జూన్ 15 జులై 15 వరకు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ/ ఉపాధి/నిరుద్యోగ భృతి సాధనకై ఐదు లక్షల అర్జీలను రాష్ట్ర గవర్నర్ కు , సీఎం కు పంపించే కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాగరాముడు శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని 40 సంవత్సరాల రాజకీయం అనుభవం ఉన్న నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని , అలా చేయలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఆమె ఇచ్చి సంవత్సరం పూర్తి అయిన ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ మినహాయించి ఏ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు ముఖ్యమంత్రి గారికి యువతకు ఉపాధి కల్పించే విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇప్పటికి నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండేదని అయితే కేవలం 16 వేల పోస్టులకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మిగతా శాఖల ఉద్యోగాల గురించి గానీ నిరుద్యోగ భృతి గాని మర్చిపోయారని విమర్శించారు ఎన్నికల హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న 2 లక్షల 60 వేల వాలంటరీల ను తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిందని కేకులు కట్ చేసుకుని సంబరాలు చేసుకునే పాలకులు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏం చేశారని వారి ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకుండా యువతను నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగమైన కల్పించండి , లేదంటే స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయండి, లేదంటే యువగలం పాదయాత్రలో నిరుద్యోగ భృతి కి ప్రణాళికల సిద్ధం చేశామన్న చెప్పిన విధంగా నిరుద్యోగ భృతి అయిన ఇప్పటివరకు ప్రతి ఒక్కరికి రావలసిన 36000 తోపాటు ప్రతి నెల 3000 ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర గవర్నర్ కి , సీఎం, నిరుద్యోగుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల అర్జీలు పంపించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపునివ్వడం జరిగింది కావున అందులో భాగంగా ఈనెల 20వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 10 గంటల నుండి కర్నూలు కలెక్టర్ కార్యాలయాల దగ్గర అర్జీలు పంపించే కార్యక్రమం జరుగుతుంది కావున అధిక సంఖ్యలో యువతీ యువకులు నిరుద్యోగులు పాల్గొని ఏఐవైఎఫ్ ఉద్యమానికి తోడ్పడడమే కాకుండా ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని వారి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, నగర నాయకులు చంటి, కాసిం, అఖిల్, శివ, రాజేష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులకు హెచ్చరిక ??



గిద్దలూరు :వాహనదారులకు తెలియచేయుట ఏమి అనగా గిద్దలూరు నుండి కంభం వయా తురిమెళ్ళ వెళ్ళే మార్గమధ్యములో గిద్దలూరు మరియు రవాణా శాఖ అధికారులు అవగాహన సదస్సు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు మరియు అందులో భాగంగా పరిమిట్ లేని వాహనాలు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుట,ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించుట,హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట మరియు రోడ్ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించడం జరిగింది.కావున వాహన దారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని అధికారులు తెలియ చేసారు,అలా లేని యెడల వాహనాలు సీజ్ చేయబడును గమనించగలరు.

## నల్లకాల్వ గ్రామములో ఎమ్మార్పీఎస్ .
# జాతీయ అధ్యక్షులు పర్యటించడం జరిగింది.



ఆత్మకూరు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్.ఇంచార్జి గా వచ్చినటువంటి ఎమ్మార్పీఎస్ .జాతీయ అధ్యక్షులు డాక్టర్. మున్నంగి.నాగరాజు మాదిగ, మరియు ఆయనతో పాటు జాతీ యనాయకులు చిలుక. రాబిన్ సన్ మాదిగ ఉన్నారు. నాగరాజు శ్రీశైలం నియోజకవర్గం నల్లకాల్వ గ్రామము లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీల సమావేశమునకు ముఖ్య అతిథిగా పాల్గొని మనం సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన బిడ్డలకు సక్రమంగా అందించే విషయంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సమష్టిగా ఉండి, మన జాతి బిడ్డల ప్రయోజనం కోసం పాటు పడాలని తెలియ జేశారు. అదేవిధంగా గ్రామ కమిటీల నిర్మాణమును పటిష్ఠంగా నిర్వహించాలని , ప్రతి గ్రామములో మన జాతి ఆత్మ గౌరవ జెండాను వచ్చే నెల 7 వ తేదీన ఘనంగా ఎగుర వేసి మన జాతి గౌరవాన్ని దేశ వ్యాప్తంగా చాటుకోవాలని అందుకు ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ సభకు అధ్యక్షులుగా మండల ఇంచార్జి జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగ శేషులు మాదిగ బాధ్యతలు చేపట్టి జిల్లా ప్రచార కార్యదర్శి కాటేపోగు నాగయ్య మాదిగ ,ఆధ్వర్యంలో సభను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమములో ,జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల దరగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లి బుజ్జి మాదిగ, జిల్లా నాయకులు శేషం దేవసహాయం మాదిగ, నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి బి చిన్న వెంకటరమణ మాదిగ, నియోజకవర్గ కార్యదర్శి, ఎస్ రామారావు మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, వనమాల పుల్లయ్య మాదిగ, మండల గౌరవ అధ్యక్షులు, శ్యామ్ మాదిగ, మండల నాయకులు , ముంతన్న,రంగస్వామి, ముస్టపల్లి, మోహన్, నాగప్రసాద్ , సింగోటము, రంగస్వామి, చిన్నపుల్లయ్య,నల్లకాల్వ, మల్లయ్య, టౌన్ అధ్యక్షులు చిలుక నాని, కొత్తరామాపురం, భాస్కర్, గ్రామ అధ్యక్షులు ,పల్లె రవి ఉపాధ్యక్షులు, సాయి, కొత్తరామాపురంఎమ్మార్పీఎస్ యువ నాయకులు, నల్లకాల్వ గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లకాల్వ గ్రామ కమిటీ అధ్యక్షునిగా కాటేపోగు. ప్రవీణ్ మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షునిగా విజయుడు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకొని రెండు కమిటీలకు మిగతా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది



# పొలం పిలుస్తోంది కార్యక్రమం పై రైతులకు అవగాహన...



నంద్యాల : రాయమాల్ పురం మునగాల గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం సమయానికి వర్షాలు కురుస్తున్నందున రైతులు వరి సాగుకు ముందు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ లేదా పిల్లి పెసర లేదా మినుము సాగు చేయాలని దీనివలన భూమిలో కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలిపారు. అలాగే వరిగట్లపై కంది లేదా కూరగాయలు సాగు చేయుట వలన రైతులు అదనపు ఆదాయం పొందగలరని, ఎరువులు పురుగుమందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలిపారు. అదేవిధంగా ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడడం వలన సాగు ఖర్చులు తగ్గించగలరని అలాగే పురుగుమందులు విచక్షణారహితంగా వాడకుండా సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు సాలు వరి సాగు చేయటం వలన సేద్యం ఖర్చులు తగ్గించగలరని ,అలాగే వరిలో ఎన్ డి ఎల్ ఆర్ 7, ఆర్ఎన్ఆర్ 15048 రకాలు ఖరీఫ్ సాగుకు అనువైనవి అని, అలాగే వరిలో ఎరువులను మోతాదుకు మించి వాడకుండా నత్రజని ఎరువులను మూడు దఫాలుగా వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనోహర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు



## పాలస్తీనపై ఇజ్రాయిల్
# యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలి.




ఆత్మకూరు : గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతను ప్రజలు, లౌకికవాదులు, మేధావులు,తీవ్రంగా ఖండించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ కోరారు. పాలసీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందర సంఘీభావ దినం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ మాట్లాడుతూ 20 మాసాలకు పైగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో 55 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో మహిళలు, చిన్నారులే అధికంగా ఉన్నారు. ఆస్పత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ ఉద్దేశ్యపూర్వకంగా నాశనం చేశారు. అంతర్జాతీయ జలాల్లో ఫ్రీడమ్ ఫ్లోటిల్లాకు చెందిన మాడ్‌లీన్ ఓడపై ఇజ్రాయిల్ జరిపిన దాడిని కూడా సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. అదుపులోకి తీసుకున్న అంతర్జాతీయ వలంటీర్లందరినీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరిని అవలంబిస్తున్నది. వలసవాద వ్యతిరేక సంఘీభావం, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతునిస్తూ భారత్ సుదీర్ఘకాలంగా అనుసరిస్తూ వచ్చిన వలసవాద వ్యతిరేక, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతు ఇచ్చే విదేశాంగ విధానం నుండి వెనక్కి తగ్గడం సిగ్గుచేటు. పాలస్తీనా ప్రయోజనాలకు ఇప్పటివరకు మన దేశం ఇచ్చిన చారిత్రక మద్దతుకు అనుగుణంగా భారత ప్రభుత్వం సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవాలి. భారతదేశం పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించి, ఇజ్రాయిల్‌కు సైనిక, భద్రతా సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలి. పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ మారణకాండ, వివక్ష, ఆక్రమణలను వ్యతిరేకించాలని ప్రజలకు సిపిఎం పార్టీగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్,వీరన్న, నాయకులు పకీర్ సాహెబ్, గోపాలకృష్ణ,బిఎస్ వలి, ఏ. కిరణ్,గణపతి, పాల శివుడు,షాలు, మల్లయ్య రైట్ భాష,రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దండి

మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించండి

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించండి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా...



నంద్యాల, : మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి ఆర్థిక స్వలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా పిడి, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక లక్ష్యం 221 యూనిట్ల నెలకొల్పనకు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో 111, ఆళ్లగడ్డలో 24, ఆత్మకూరులో 19, బేతంచెర్లలో 17, డోన్ లో 26, నందికొట్కూరులో 24 యూనిట్లను స్థాపించి మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటును అంది

# ఆదోనిలో అభివృద్ధి మొదలైంది

- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి





ఆదోని : : ఆదోనిలో అభివృద్ధి మొదలైందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. మంగళవారం దోని పట్టణంలో బాలికల సాంఘిక సంక్షేమ హాస్టలను మరమ్మత్తులు చేసి ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సాధించి హాస్టల్లో విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించేటువంటి ప్రయత్నంలో భాగంగా ఆదోని బాలికల కళాశాల సాంఘిక సంక్షేమ హాస్టలకు 36 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించామని, బాలుర సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు దాదాపు 32 లక్షల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలను చేయించామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలియజేశారు. గత ప్రభుత్వము అనేక సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ హాస్టలను నిర్లక్ష్యానికి గురి చేశాయని ప్రభుత్వం రాగానే సాంఘిక సంక్షేమ హాస్టలను అభివృద్ధిలోకి తీసుకువచ్చి విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. మేము మరమ్మత్తులు చేసిన అనంతరం 150 మందితో ఉన్న హాస్టల్లో ఇప్పుడు దాదాపు 200 మంది విద్యార్థులకు అవసరమైనటువంటి వస్తువులు కల్పించామని ఈ హాస్టల్ లో ఎంతో అందంగా తయారు చేశామని వెంటనే ఈ హాస్టల్లో అడ్మిషన్లు తీసుకొని బాగా చదువుకొనీ అభివృద్ధి లోకి రావలసిందిగా ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మంత్రులతో మాట్లాడి,అధికారులతో మాట్లాడి, అసెంబ్లి లో మాట్లాడి ఒక్క ఆదోనిలోనే సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు దాదాపు ఒక కోటి 15 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి , ఆదోని మున్సిపల్ కమిషనర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ,వార్డెన్లు పాల్గొన్నారు.

# డి ఈ ఓ ఎస్ సామ్యూల్ పాల్ కి వినతి పత్రం



కర్నూలు : కోడుమూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అనంతరత్నమ్ మాదిగ ఐ ఎన్ యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి పాషా జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎడ్లూరి లాజరస్ కాంగ్రెస్ నాయకులు జె నాగరాజు జె కుమార్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ఈనాటి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం స్కీం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి విద్యార్థి విద్యార్థినీల తల్లుల అకౌంట్లో చదువుకోడానికి నగదును కేటాయించడం జరిగింది. ఇది అదునుగా చూసుకుని ప్రైవేటు స్కూల్ యజమాన్యం వారు అక్రమంగా అధిక ఫీజులు పెంచడం జరిగింది కొంతమంది విద్యార్థిని తల్లిదండ్రులు ఎందుకు ఈ విధంగా అమాంతంగా ఫీజులు పెంచారని అడగగా మీకు ఉచితంగా ప్రభుత్వము నుండి తల్లికి వందనం స్కీం ద్వారా నగదు వస్తుంది కనుక మేము ఫీజులు పెంచామని కొన్ని ప్రైవేటు సంస్థలు చెప్పకనే చెబుతున్నాయి. కావున ప్రభుత్వము ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాన్ని పిలిపించి అధిక ఫీజులను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని మాట్లాడారు.లేదంటే విద్యార్థుల తల్లిదండ్రులను ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ తరపున ధర్నాలు చేయడానికి కూడా వెనకాడమని తెలియజేశారు.

# ప్రభుత్వ బడిలో అడ్మిషన్ల కోసం సిఫార్సులు చేసే రోజులు చూస్తారు

విద్యాశాఖ విషయంలో మంత్రి నారా లోకేష్ కొత్త ఒరవడితో ముందుకు వెళ్తున్నారు

తల్లికి వందనం సంబరాల కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

జగన్ ఫోటోలతో గతంలో స్కూల్ కిట్స్ ఇచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం




అనంతపురం : ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు త్వరలోనే చూస్తారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తల్లికి వందనం పథకం ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న ప్రభాకర్ పాఠశాలలో సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పిల్లల చేత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆ తర్వాత థాంక్యూ సీఎం సర్, థాంక్యూ లోకేష్ సార్ అంటూ పిల్లలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకంతో ప్రతి ఒక్కరిలో ఆనందం కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా పిల్లల్ని పాఠశాలలకు పంపుతున్నారన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు బడి మానేశారని ఇప్పుడు తిరిగి 12 లక్షల మంది బడికి వస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వస్తుందని.. ఇంకా కొంతమంది రానివారికి.. త్వరలోనే అందుతుందని స్పష్టం చేశారు. గతంలో ప్రతి విద్యార్థి నుంచి 2వేల రూపాయలు తీసుకొని ఏం చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం ఈ రెండు వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. దీనికి తోడు పిల్లలకు ఇచ్చే బ్యాగుల మీద జగన్ ఫోటో ఉండటంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఒక అరాచకుడు, అవినీతిపరుడి ఫోటో చూస్తూ పిల్లలు చదువుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కల్పించారన్నారు. కానీ ఇప్పుడు పిల్లల్లో స్ఫూర్తి నింపే విధంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల ఫోటోలతో పిల్లలకు విద్యా కానుకలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఆందోళన వైసీపీలో కనిపిస్తోందన్నారు. అందుకే వారు ఇలాంటి విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# మానవడు ప్రకృతి యజమాని కాదు.. ధర్మకర్త మాత్రమే..

దాన్ని సంరక్షిస్తే... అది మనల్ని సంరక్షిస్తుంది

ప్రపంచ ఏడారి నివారణ దినోత్సవంలో వక్తలు.. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో సదస్సు



అనంతపురం, : మానవుడు ప్రకృతికి యజమాని కాదు... ధర్మకర్త మాత్రమే' అని వక్తలు పేర్కొన్నారు. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పంగల్ రోడ్డు వద్దనున్న ఆర్డిటీ ఇన్‌క్లూజీవ్ హైస్కూల్ ఆవరణంలో 'ప్రపంచ కరువు, ఏడారి నివారణ దినోత్సవం' మంగళవారం జరిగింది. ప్రకృతి సంరక్షణ, ఏడారి నివారణ కార్యక్రమాల సంబంధించి పోటో ఎగ్జిబిషన్‌ను ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తిలకించారు.ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రకృతికి మానవుడు యజమాని కాదని..ధర్మవ కర్తయేనని పేర్కొన్నారు. ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. ప్రకృతిలో అసమతుల్యత ఏర్పడటం ద్వారా నేడు అనేక విపరిణామాలను ఎదుర్కొకావాల్సి వస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు, ఆహార కాలుష్యం వలన ఏర్పడుతున్న అనారోగ్య సమస్యలు అనేకమున్నాయన్నారు. ఈ సమస్యలను ప్రకృతి వ్యవసాయం ద్వారా చాలా వరకు ఎదుర్కొనేందుకు వీలుందన్నారు. ఆ దిశగానే ఎఎఫ్ ఎకాలజీ పనిచేస్తోందని వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మాలోల మాట్లాడుతూ కోవిడ్ సమయం నుంచి ప్రజల ఆరోగ్యాల పట్ల అప్రమత్తత పెరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల సాగుపై ఆసక్తి పెరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఇచ్చిన సందేశాన్ని ఆయన చదవి వినిపించారు. వాతావరణ మార్పులు, ఏడారి నివారణ కింద ఎఎఫ్ ఎకాలజీ చేస్తున్న కృషిని అభినందించారు. వారికి మద్దతు ఉంటుందని ఈ సందేశంలో తెలియజేశారు.వ్యవసాయ పరిశోధాన సంస్థ ప్రిన్సిపాల్ సైంటిస్టు విజయ శంకర్ బాబు మాట్లాడుతూ హరిత విప్లవం తరువాత దిగుబడులు పెంచే క్రమంలో పెద్దఎత్తున రసాయనాల వాడకం పెరిగిందన్నారు. తద్వారా భూమి, నీరు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం పడుతోందన్నారు. కరువు అన్నది తక్కువ వర్షపాతం నమోదవడమే కాదు... భూసారాన్ని కూడా దెబ్బతీస్తుందన్నారు. రైతు సాధికార సంస్థ ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసరు లక్ష్మానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం యొక్క అవశ్యకతను రైతులకు తెలియజేయడం జరుగుతోందన్నారు. సీజన్‌కు ముందే లోత్కైన దుక్కులు చేసుకోవడం ఎటిఎం లాంటివన్నారు. పడిన వర్షాన్ని భూమిలో ఇంకి భూసారాన్ని కాపాడటానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నీరు, మట్టి, కొండలను కాపాడటం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడగలమని ఎఫ్ఇఎస్ హెడ్ భక్తర్ వలి తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్స్ డైరెక్టరు భానుజ, జిల్లా ఉద్యానవన అధికారి సుబ్రమణ్యం, ఎఆర్ఎస్ సైంటిస్టు మాధవీలత, రైతులు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, చందోల్ కుమార్, మునెమ్మ, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయం...

– కామారెడ్డి పోలీస్ శాఖ కొత్త లోగో ఆవిష్కరణ..

– మార్పుకు నాంది పలికిన జిల్లా ఎస్పీ...




కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం నాడు కొత్త లోగోను ఆవిష్కరించారు. ఎల్లప్పుడూ నిర్భయంగా.. ఎప్పటికీ అప్రమత్తంగా అనే నినాదంతో రూపొందిన ఈ లోగో, పోలీసింగ్‌లో ధైర్యం, అప్రమత్తత, పారదర్శకతను ప్రతిబింబించడమే కాకుండా, పోలీసింగ్‌లో వస్తున్న మార్పుకు ప్రబలమైన ప్రతీకగా నిలుస్తోంది. ఇందులో ప్రతిఫలించే నినాదం జిల్లా పోలీసుల నిబద్ధతను, కమిట్‌మెంట్‌ను స్పష్టంగా వ్యక్తపరుస్తుంది. ఈ లోగోను జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, అధికారిక పత్రాలు, సోషల్ మీడియా వేదికలలో అమలులోకి తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. ఈ లోగో కేవలం గుర్తింపు మాత్రమే కాదు, కామారెడ్డి పోలీస్ శాఖ నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతా భావం, న్యాయబద్ధమైన విధానాలను ప్రతిబింబిస్తుంది. పోలీసింగ్‌ను ప్రజలకు మరింత సమీపంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. "పారదర్శకతే మా బలం %-% ధైర్యమే మా ఆయుధం" అనే లక్ష్యంతో పోలీసులు వ్యవహరించాల్సిన దిశగా మార్గదర్శకాలు రూపొందించామని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి అధికారి శ్రద్ధగా, సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రజల మద్దతుతో మరింత శక్తివంతమైన పోలీసింగ్‌ను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, ఏసీపి చైతన్య రెడ్డి, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా చేస్తే ఎంత ఆరోగ్యంగా ఉంటారో సీఎం చంద్రబాబు ప్రత్యక్ష నిదర్శనం

ఏడు పదుల వయసులో కూడా ఆయన

యువకుడిలా పనిచేస్తున్నారు

యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో

ఎమ్మెల్యే పరిటాల సునీత

పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం

వద్ద పార్క్ లో యోగా కార్యక్రమం

యోగా మన జీవితంలో ఒక భాగం కావాలి..

ఎమ్మెల్యే సునీత పిలుపు





రాప్తాడు : ప్రతిరోజు యోగా చేస్తే ఎంత ఆరోగ్యంగా ఉంటారో చెప్పడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిలువెత్తు నిదర్శనమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం సమీపంలోని పార్క్ లో ఏర్పాటు చేసిన యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి యోగా చేశారు. యోగా మాస్టర్స్ సూచించిన విధంగా ఆసనాలు వేస్తూ... అందరిలో స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ యోగా అనేది మనిషికి ఎంత అవసరమో అందరూ తెలుసుకోవాలన్నారు. ఒక మనిషి యోగా చేస్తే ఎంత ఉత్సాహంగా ఉంటారన్నది... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూస్తే తెలుస్తుందన్నారు. ఆయన ఏడుపదుల వయసు దాటినా కూడా యువకుడిలా పనిచేస్తున్నారన్నారు. ఆయనలో ఎప్పుడూ అలసట మేము చూడలేదని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. గత నెల 21వ తేది నుంచి ఈనెల 21వ తేది వరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించారని. ఈనెల 21న వైజాగ్ లో 5లక్షల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహించి వరల్డ్ రికార్డ్ సాధించేలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ కూడా పాల్గొంటున్నారని.. ఆరోజు నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగా అనేది అన్ని వయసుల వారికి చాలా అవసరమని.. యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా.. తగ్గే అవకాశం ఉందన్నారు అందుకే ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాను.. అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు....

# పాత్రికేయుల పిల్లలకు అన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రత్యేక చర్యలు

నేను కూడా పాత్రికేయ కుటుంబం నుంచే వచ్చా..

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

పాత్రికేయుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట

పాత్రికేయ రంగంతో మా కుటుంబానికి 40 ఏళ్ల అనుబంధం

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వారి సమస్యలపై అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం

దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తా

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అనంతపురం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తదితరులు..





అనంతపురం: అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్దనున్న ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ మరియు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షఫీవుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో సుమారు 280 మంది పాత్రికేయుల పిల్లలకు ఈ ఏడాదికి విద్యకు సంబంధించిన విద్యా మెటీరియల్, నోటు పుస్తకాలు పెన్సిల్లు, ఇతర విద్యాసామాగ్రిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉరవకొండ హెచ్ఎంటీవీ పాత్రికేయుడు నాగరాజు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయుల పిల్లలకు అన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేయడం పట్ల వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బాలాజీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారిని ప్రశంసించారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని, మా నాన్నగారు కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి రిటైర్డ్ అయ్యారని, అంతకుముందు మా నాన్న కొద్ది రోజులు చిత్రదుర్గ జిల్లా రిపోర్టర్ గా పనిచేసేవారని, కొన్ని ఆర్టికల్స్ ప్రింట్ మీడియాకు చాలా ఆలోచించి, విశ్లేషించి రాసేవారని, ఆయన రాసే న్యూస్ గురించి ఇప్పుడు కూడా గుర్తు చేసుకుంటు ఉంటానని, నన్ను కూడా మీ కుటుంబ సభ్యుడిగా పరిగణించవచ్చన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రద్దు గురించి తెలియజేశారని, ఈ విషయమై లేఖ ఇచ్చిన రోజే సాయంత్రానికి ప్రొసీడింగ్స్ జారీ చేశామన్నారు. జర్నలిస్టుల గ్రీవెన్స్ ను పరిష్కరించేందుకు ఇన్చార్జిగా డిఐపిఆర్ఓ ఉంటారని, డిఐపిఆర్ఓ కార్యాలయానికి వారానికి ఒకరోజు ఒక లిఖితమైన సమయాన్ని ఇవ్వబడుతుందని, ఎలాంటి సమస్య ఉన్న లిఖితపూర్వకంగా తెలియజేయాలని, అనంతరం సమస్యలు తనకు తెలియజేయాలని, ఎంతవరకు సహాయం చేయగలుగుతామో ఖచ్చితంగా అంత సహాయం చేస్తామన్నారు. జర్నలిజం అనేది ఒక ఉత్తేజకరమైన వృత్తి అని, ఎంతో ఉత్సాహంతో ఒక జర్నలిస్ట్ వ్యాసం రాయడం మొదలు పెడతాడని, ఒక జర్నలిస్టు ఒక వ్యాసం రాయాలంటే కొన్ని రోజులు ఆలోచించి, దానికోసం తిరిగి, కొందరితో మాట్లాడి అన్ని రకాల వీక్షణతో వ్యాసం రాయడం జరుగుతుందని, వారిని ఒక ఆర్టిస్ట్ తో పోల్చవచ్చన్నారు. ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థతో పాటు జర్నలిస్ట్ నాలుగవ స్తంభం అని అన్నారు. జిల్లా యంత్రాంగం అందరు జర్నలిస్టుకి గౌరవాన్ని ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల అభిప్రాయాలు చాలా విలువైనవన్నారు. జర్నలిస్టులు రాసిన వ్యాసాలకు దీర్ఘకాళిక ప్రణాళికలు రూపొందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు మంచి చదువు దేవుడు అందించాలని కోరుకుంటున్నామన్నారు

### పాత్రికేయుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఈ సందర్భంగా పాత్రికేయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పల్లి వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి సహకారంతో ఈరోజు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. పాత్రికేయుల పిల్లలకు కొంత సహాయ సహకారాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నామని, ఇది ఎంతో మంచి కార్యక్రమం అని, ఈ కార్యక్రమం నిర్వహించిన రేపటి రామాంజనేయులు, షఫీ వుల్లా మరియు మిగతా పాత్రికేయుల సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమకి ఎంతో ఆనందదాయకంగా ఉందని, ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గత 40 ఏళ్లుగా మా మామయ్య, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి ఉన్నతికి మరియు మా బాలాజీ విద్యా సంస్థల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పాత్రికేయులకు, వాటి యాజమాన్య ప్రతినిధులకు మా పల్లె కుటుంబం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ మరియు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న విద్యారంగంతో పాటు అనేక కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ఇటు విద్య అటు రాజకీయ పరంగా సహాయ సహకారాలు ఇస్తున్న మీడియా రంగానికి మా కుటుంబానికి ఎంతో మంచి అనుబంధ ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే పాత్రికేయ వృత్తిలో రాణిస్తున్న ఎంతోమంది పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించు కుంటున్నారని, అలాంటి వారి సమస్యల పరిష్కారానికి పల్లె కుటుంబం ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. పాత్రికేయుల సమస్యలపైనే కాకుండా వారి సంక్షేమానికి నా వంతుగా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పాత్రికేయుల పిల్లల ఉన్నత విద్యకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా పల్లె ఉమా ట్రస్ట్ ద్వారా పాత్రికేయుల సంక్షేమానికి ఈరోజు ఎంతో కొంత ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. మా మామయ్య ఈరోజు విద్యావేత్తగానే కాకుండా రాజకీయ నాయకుడిగా అత్యున్నస్థాయికి ఎదిగాడంటే అందుకు పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని వారి మేలు ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పారదర్శకంగా సమాచారం తెలియజేసే వారధన్నారు. వారి ఇచ్చే సమాచారం విశ్వసనీయత మీద ఉండాలని, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సహకారం జిల్లా యంత్రాంగానికి అవసరమన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉరవకొండకు చెందిన హెచ్ఎంటీవీ పాత్రికేయుడు నాగరాజు పిల్లల చదువుకు అయ్యే ఖర్చును శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా భరించి చదివిస్తామని ఆ సంస్థ చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి వెల్లడించారు. పాత్రికేయులు వేరు కాదు మేము, మీరు వేరు కాదని, మనమందరం ఒక కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పాత్రికేయులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా సమాజ అభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. అన్ని రంగాలను సరైన దిశగా నడిపించే శక్తిగా పాత్రికేయ రంగానికి ఉందని గుర్తు చేశారు.అంతకుముందు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షఫీ ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ, పాత్రికేయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యాసంస్థల్లో ఫీజు రైతుతోపాటు ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు %ఆ% సీనియర్ పాత్రికేయులు ఆజాద్, రామాంజనేయులు, సంతోష్ రెడ్డి, శ్రీరాములు, పాత్రికేయు సభ్యులు 10టివి జగదీష్, అమర్, ప్రకాష్, ఆర్ కే టివి నాయుడు, కేశవ, రవి, దాదు, పలువురు పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువులతో కూడా రాజకీయాలు చేసిన వ్యక్తి.. సైకో జగన్ రెడ్డి

పిల్లల బ్యాగుల మీద ఆయన ఫోటోలు ఎందుకు

విద్యా మిత్ర పాఠశాల కిట్

పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

గతంలో పబ్లిసిటీ పిచ్చి..

ఇప్పుడు ప్రభుత్వంపై నిందలు వేసే కుట్రలు

పిల్లలతో రాజకీయాలు చేయవద్దని హితవు

పలికిన ఎమ్మెల్యే సునీత



రాప్తాడు : పిల్లల చదువులతో కూడా రాజకీయాలు చేసిన ఒక సైకో లాంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలనందు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలు వేశారు అనంతరం తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుకను అందజేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పాఠశాలంటే దేవాలయాలలాంటివని ఇక్కడ కూడా గత ఐదేళ్లలో రాజకీయాలు చేశారన్నారు. విద్యార్థులకు అందించే స్కూల్ బ్యాగులు, బెల్టు ఇతర వాటిపై జగన్మోహన్ రెడ్డి ఫోటోలు వేసుకొని పబ్లిసిటీ చేసుకున్నారన్నారు. కానీ ఇప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహనీయులు ఫోటోలతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీలేదన్నారు. రాప్తాడు మండలంలోనే సుమారు 3వేల మందికి విద్యా మిత్ర కిట్లు అందజేసినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 36లక్షల మందికి విద్యా మిత్ర కిట్లు అందజేసేందుకు 950కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. అలాగే తల్లికి వందనం కింద రాప్తాడు మండలంలో 5వేల మందికి 6 కోట్ల 50 లక్షల రూపాయలు అందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 68లక్షల మందిని గుర్తించి 8వేల 8వందల కోట్లు మంజూరు చేశారన్నారు. తొలివిడత 55లక్షల మందికి7వేల 2వందల కోట్ల వరకు విడుదల చేసినట్లు వివరించారు. పేదల విద్య విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు కూడా చక్కగా చదువుకోవాలని సూచించారు. అయితే వైసిపి నాయకులు గతంలో చదువుల విషయంలో కూడా రాజకీయాలు చేశారని ఇప్పుడు ఓడిపోయాక కూడా వారికి బుద్ధి రావడం లేదన్నారు. ఎక్కడైనా ఏదైనా చిన్న సంఘటన జరిగితే దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒక బాలికపై అత్యాచారం జరిగితే పదేపదే దాని గురించి ప్రస్తావిస్తూ.. వారిని మరింత కుంగతీస్తున్నారన్నారు. కనీసం పిల్లలను చదువులనైనా మీ రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఎమ్మెల్యే సునీత వైసిపి నాయకులకు హితవు పలికారు....





# ఎక్స్ పోర్ట్ చేస్తే జిల్లాకు మంచి గుర్తింపు, రైతులకు వ్యాపారులకు మంచి లాభాలు వస్తాయి...

- తీసుకున్న నిర్ణయాలు అమలు కాకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్...




కామారెడ్డి, : మంగళవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జరిగిన మొదటి డిఎల్ఈపిసి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి క్వాలిటీ గల బియ్యం, మొక్కజొన్న మరియు సోయాబీన్ పంటలు, తదితర పండుతున్నాయని, వీటిని సరైన రీతిలో మార్కెటింగ్ చేసి, ఎక్స్ పోర్ట్ చేస్తే జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని, రైతులకు వ్యాపారులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. జిల్లా పరిశ్రమలశాఖ అధికారుల సలహాలు తీసుకొని జిల్లాలోని వ్యాపారులు, మిల్లర్లు హైదరాబాదులోనీ కామర్స్ అండ్ ఎక్స్ పోర్ట్ శాఖ వారితో సంప్రదించి జిల్లా నుంచి మంచి క్వాలిటీ గల రైస్, మొక్కజొన్నలు, సోయాబీన్ ఎక్స్ పోర్ట్ చేయాలని సూచించారు. జిల్లా నుండి నాణ్యమైన ఉత్పత్తులు ఎక్స్ పోర్ట్ అయ్యేలా పరిశ్రమల శాఖ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా మహిళా సమైక్య ద్వారా ఒక రైస్ మిల్లును మరియు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శైలజ, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఎల్డిఎం చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమణ, రైస్ మిల్లర్లు, వ్యాపారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి, హృదయ సంఘర్షణల నాదం

జీవితంలో ఏ మలుపు ఎప్పుడు సంభవిస్తుందో ఎవరికీ తెలియదు.. దీనికి పరిష్కారం జీవితం మొత్తం ఎదురు చూడడమే! కన్నీళ్ల వరదొచ్చి నిన్ను ముంచెత్తినా నిలబడాలి. పోతే కొట్టుకుపోతావ్ లేదా నిలబడితే చరిత్రగా మిగిలిపోతావ్!

## అందరికీ న్యాయం.. ఎప్పటికీ దక్కేను..!

ఈ మాటలన్నీ ఏదో వ్యక్తిత్వ వికాసాన్ని వివరించే గ్రంథంలోంచి తీసుకున్నవి కావు. ఒకరి జీవన అగాధంలో నుంచీ పుట్టుకొచ్చిన రచనలనుండి స్వీకరించినవి. జీవితం పెట్టిన పరీక్షలలో విజేతగా నిలిచిన వ్యక్తి తన అనుభవాలను గ్రంథస్తం చేస్తే అది "ఏకుదారం" నవలగా మారింది. దాని రచయిత డాక్టర్ బి. నాగశేషు. ఈ శీర్షికకు ట్యాగ్ లైన్ 'చేతివృత్తుల సంతకం'. వృత్తికీ హృదయానికి జరిగిన సంఘర్షణే ఈ ఏకుదారం నవల అంటారు. రచయిత ప్రకటించుకున్నట్లు నవలా చరిత్రలో ఉన్నికారుల బ్రతుకుల్లోంచి వచ్చిన ఒకే ఒక్క నవల ఇది. అందుకే రచయిత చాలా ఆత్మవిశ్వాసంతో నేను తప్ప ఈ కథాంశంతో ఇలాంటి నవల వేరెవ్వరు రాయలేరు' అంటారు.

## నాన్నకు నాన్నగా జన్మిస్తా..
## చేతి వృత్తులపై తొలి సంతకం..

కులవృత్తిని కార్పొరేట్ శక్తుల కంటే ముందు అదే కులంలోని బడా బాబుల స్వార్థం, కుయుక్తులు ఆ వృత్తిలోని బడుగు జీవుల బతుకుల్ని ఎలా బలి తీసుకుంటాయో ప్రత్యక్ష సాక్షిగా చేసిన కథాకథనం ఈ నవల. ఏకుదారం నవలకు కథా కేంద్రం హిందూపురం ప్రాంతం. కథావస్తువు కర్ణాటక సరిహద్దులో వుండే పావగడకు దగ్గరలోని మేసినపల్లె లోని ఉన్నికారుల వృత్తి హృదయ వేదన.

## ఆకాశ వర్షం
## ఊరందరికీ ఒక్కరోలు..

సంజన్న, ముత్యాలమ్మలకు ముగ్గురు మగ బిడ్డలలో చివరి సంతానమే బీరప్ప. తల్లి ఒడిలో ఆకలితో పడుకున్న ముగ్గురు పిల్లలకు, తల్లి పేగుల అరుపులు వినిపిస్తుంటే అమ్మా నీకు పేగులు అరుస్తున్నాయి అని అడిగితే నిద్రలేక అలా అరుస్తున్నాయని సర్ది చెప్పుకుంటుంది ఆ పేద తల్లి. పిల్లల్ని జో కొట్టడానికి కూడా ఆమె చేతిలో సత్తువ ఉండదు. వూరినిండా అప్పులు చేసి ఇల్లిడిసిపోయే భర్తలు, వాళ్ళ ఆడోళ్లని ఊరి జనం లైంగికంగా దోచుకోవడం, పడుపు వృత్తిలోకి దింపడం అలవాటైన విషయం. అలా సీమప్ప భార్య పక్కీరమ్మ. అందరికీ చవకగా చిక్కే సత్తువలేని చౌడు భూమిగా, ఊరందరికీ ఒక్కరోలుగా (ఒక్కలు దంచుకునే రోలు) అవుతుంది.

## దరిద్రానికి దత్తపుత్రుడు..

సంజన్న, ముత్యాలమ్మల ఇద్దరు బిడ్డల్ని కేవలం ఇంత బువ్వ కోసం జీతం పెట్టి జీవనాధారం కోసం పుట్టపర్తికి వలసపోగా సరిగ్గా ఎనిమేండ్ల పిల్లవాడైన బీరప్ప బిక్కుబిక్కుమని ఇంటిదగ్గరే ఒంటరిగా వుంటాడు చదువు కోసం. దరిద్రానికి దత్తపుత్రుడిలా, కుళ్లిన అరటిపండుపై కూడా వాల లేని కుంటి ఈగలా ఉంటాడంటారు రచయిత బీరప్ప స్థితిని పోల్చిచెబుతూ. ఎక్కడ అన్నం వాసన వస్తే అక్కడికి చేరిపోతుంటాడు బీరప్ప. యాడ దూరి తిని పోతాడోనని కావిలి పెట్టడం కూడా చేస్తుంటారు. ఆ ఊర్లో జాతరలు పీర్ల పండుగలు, కుటుంబంలో దేవుడి కార్యాలు, బీర దేవర ప్రతిష్టలు, పూజలు, పూజారి నియామకం వంటి ఉపాఖ్యానాలతో సగం నవల నడుస్తుంది.

## అన్నలు అప్పుడే గుర్తుకొస్తారు..

అప్పుడే జమీందారులు, కూలోడు అనే భేదభావం లేకుండా సమసమాజం నిర్మించాలనే ఆశయంతో ఉద్యమిస్తూ కష్టజీవుల కష్టాన్ని దోచుకునే వాళ్ల మక్కెలు ఇరగ్గొట్టి వాళ్ళ పీచమణచడానికి వచ్చిన అడవిలో అన్నల ప్రస్తావన వస్తుంది. కథానాయకుడు బీరప్ప ఏడో తరగతి పాసై సేవా మందిరంలో చదువుకు చేరడంతో కథ వేగం పుంజుకుంటుంది. చిన్న తరగతుల్లో పేద పిల్లలని కొందరు అయ్యవార్లు కొట్టే దెబ్బలకి స్కూల్ విడిచి పారిపోయి తిరిగి కులవృత్తుల్లోనే కుదురుకునే ఘట్టాలు వస్తాయి. అందుకే బీరప్పకు హాస్టల్లో బువ్వ పెట్టి కొట్టే ఒక రకమైన శిక్షల సంస్థలా అనిపిస్తాయి ఆ చదువులు. బువ్వ వద్దు, చదువూ వద్దు అనుకునేలా చేస్తుంది.

## దళం నుంచి పీహెచ్‌డీ వరకు మలుపు..

ఇక అక్కడి నుండి తిరుగుళ్లు మొదలవుతాయి. చదువుకు దూరమై అన్నలకు దగ్గరై దళసభ్యుడిగా మారిపోతాడు. మిత్రుడి ఎన్కౌంటర్ దుర్మరణాన్ని దగ్గరగా చూసి తిరిగి చదువు లోకి ప్రవేశించాలి అనుకుంటాడు. చిన్ననాటి స్నేహితుడు మంజు సహాయంతో పదో తరగతి పాసై కాలేజీ చదువులో చేరిపోతాడు. ఉన్నత చదువులు పూర్తి చేసుకుని బంగారు పతకాలను కూడా పొందగలుగుతాడు. చదువు పూర్తి చేసుకుని ప్రైవేట్ కాలేజీలో అధ్యాపకునిగా చేరుతాడు. ఆ క్రమంలో కాలేజీలోనే అర్చన అనే మరో లెక్చరర్ పరిచయం కావడం, నెట్ పరీక్షలు రాసే సందర్భంగా ఆమెకు దగ్గరై, ఆమె మీద మనసు పారేసుకుంటాడు. నెట్ పాస్ అయిన విషయం తెలిసిన గగనా మేడం తన దగ్గర పీహెచ్డీ చేసుకోవడానికి బీరప్పకు అవకాశం ఇస్తానంటోంది. అందుకు కావాల్సిన ఫీజు కట్టడానికి అర్చన వాళ్ల అమ్మ జత కమ్మలు తాకట్టు పెట్టి అవసరమైన ఫీజులకి డబ్బు సర్దుబాటు చేస్తారు. పీహెచ్డీ పట్టా చేతికి రావడం యూజీసీ నెట్ మీద దరఖాస్తు చేసుకున్న ఉద్యోగానికి ఇంటర్వ్యూ వస్తుంది. బీరప్ప యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగానికి సెలెక్ట్ అయి చేరిపోవడం జరిగిపోతుంది.

## కులవృత్తులు ఇక కూడుపెట్టవ్!




మగ్గం గుంతలోకి దిగి పోయినోడు, రోజురోజుకీ దిగిపోవడమే కానీ ఎక్కి రావడం జరగదు అన్న ఆలోచన నుండి కొన్ని సంసారాలు పాడైపోయేది కులవృత్తి వల్లే.. దానిని నమ్ముకుని కొత్తది నేర్చుకోలేక, పాతది మర్చిపోలేక, అలా జీవితంలో ఆర్థికమైన ఊబిలోకి పల్లెల్లోని చేతివృత్తుల వారు కూరుకుపోవడం గమనిస్తాడు పాఠకుడు. చదువు లేకపోయిన పల్లీయుల జీవితాల్లో హాస్యచతురత ఒక భాగం కావడం ఈ నవలకు మరింత ఆనందాన్ని తెచ్చిపెట్టాయి. ఎన్నెన్నో కొత్త ప్రాదేశిక పదాలను పరిచయం చేశారు రచయిత ఈ నవల ద్వారా.. ఇంతవరకూ తెలుగులో ఎవరూ ఉపయోగించని ఉపమానాలు వాడారు. భావుకతతో కూడిన ఆర్ద్రమైన వాక్యాలతో పాటు నవల గమనంలో కొన్ని అక్కడకక్కడ రొమాన్స్ సందర్భాలు పాఠకుడిని కట్టిపడేస్తుంటాయి. పేద పిల్లలు చదువుకోవాలంటే నిగ్రహశక్తి ఎంత ముఖ్యమో చెబుతూ, పేదోడి జీవితాన్ని మార్చే ఆయుధం చదువు ఒక్కటే! అంటారు. నవలలోని విషయాలు మనసుకు, బుద్ధికి గట్టిగా హత్తుకు పోయేలా చెప్పడంలో రచయిత చూపిన నేర్పు ప్రశంసనీయం.

# త్వరలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

రాష్ట్రంలో జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్న అభివృద్ధి, సంక్షేమం

తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తున్నాం

పారిశ్రామిక హబ్ గా రాయలసీమ

అనంతపురం-బెంగుళూరు మధ్య భారీ పరిశ్రమల ఏర్పాటు

'తల్లికి వందనం'పై జగన్ వి తప్పుడు ఆరోపణలు

ఈ నెల 21న 'అన్నదాత సుఖీభవ' అమలు

మద్యం కేసుల్లో మా జోక్యం లేదు : మంత్రి సవిత




పెనుకొండ : త్వరలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిర్భవించం ఖాయమని, గత ప్రభుత్వం వేధింపులు తాళలేక రాష్ట్రం నుంచి తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ నెల 21న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నామన్నారు. మద్యం కేసు విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతోందని, ఇందులో ఎవరి జోక్యమూ లేదని స్పష్టంచేశారు. జగన్ అరాచక పాలనను తట్టుకోలేక ప్రజలు ఆయన్ను అధికారం నుంచి డైవర్ట్ చేశారని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం మంగళవారం గోరంట్ల మండలం కల్లితండాకు వచ్చిన సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలవుతున్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలుచే స్తున్నారన్నారు. వితంతు, వృద్ధాప్య పెన్షన్లతో పాటు దివ్యాంగుల పెన్షన్లు పెంచామన్నారు. స్పౌజ్ పెన్షన్లను కూడా అందజేయ బోతున్నామన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను ప్రారంభిం చామన్నారు. ఉచిత ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో భారీ ఎత్తున రహదారులను నిర్మిస్తున్నామన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఇంటర్ కళాశాల్లో సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లు, పాఠశాలలకు మరమ్మతులతో పాటు అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. అందులో రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసం రాష్ట్రంలో భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు.

## 21 నుంచి 'అన్నదాత సుఖీభవ' అమలు

ఈ నెల 21న అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు కూడా ప్రారంభించామన్నారు. ముఖ్యంగా రాయలసీమను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. అనంతపురం నుంచి బెంగుళూరు మధ్య భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. అదే సమయంలో, గత ప్రభుత్వం వేధింపులు తాళలేక రాష్ట్రం నుంచి తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తున్నామని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో ఇప్పటికే చర్చలు జరిపారని తెలిపారు. వాటిలో కొన్ని యాజమాన్యాలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల మాదిరిగా పరుగులు తీస్తున్నాయని, త్వరలోనే ఏపీ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిర్భవించడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తంచేశారు.

## మద్యం కేసుల్లో మా జోక్యం లేదు

మద్యం కేసులో విషయంలో తమ ప్రభుత్వ జోక్యం లేదని, చట్టం తన పని చేసుకుపోతోందని మంత్రి సవిత స్పష్టం చేశారు. గతంలోనే కల్తీ మద్యం అమ్మకాలపై జగన్ కు అప్పటి ప్రతిపక్ష, ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ నాయకుడి సూచనలను జగన్ పట్టించుకోలేదన్నారు. చేసిన తప్పులకు ఇప్పుడు కోర్టులో సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి జగన్ కు వచ్చిందని, ఇందులో ఎవరి ప్రమేయమూ లేదని మంత్రి సవిత తెలిపారు.

## జగన్ కు డైవర్షన్ రాజకీయాలు అలవాటే...

ఆది నుంచి డైవర్షన్ రాజకీయాలు, శవ రాజకీయాలు చేయడం జగన్ కు అలవాటేనని మంత్రి సవిత తెలిపారు. తల్లికి వందనం పథకం అమలులో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేదన్నారు. బాబాయ్ హత్య కేసు, తండ్రి మృతదేహాన్ని అడ్డం పెట్టుకుని సానుభూతి రాజకీయాలు చేయడం అలవాటైన జగన్ ను ప్రజలు అధికారం నుంచి డైవర్ట్ చేశారని ఎద్దేవా చేశారు. తప్పుడు ఆరోపణలు చేయడం జగన్ కు అలవాటైందని, తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బినామీ పేర్లతో.... సొసైటీ భూములు కాజేసింది... నీవు కాదా! కేతిరెడ్డి.

ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం.

దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్

అడ్రస్ జగన్మోహన్ రెడ్డి, కేతిరెడ్డి.

బలహీనవర్గాల ముద్దుబిడ్డ సత్య కుమార్ యాదవ్.

ప్రభుత్వ పాఠశాలలో జరిగిన నాడు...

నేడు అవినీతి గురించి చర్చకు సిద్ధమా?

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.





ధర్మవరం రూరల్ : ధర్మవరం నియోజకవర్గ రూరల్ మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన నారా కొండయ్య చౌదరి మరియు వారి అనుచర వర్గం, పట్టణానికి చెందిన కురువ సామాజిక వర్గం నాయకుడు ఎజ్జె రమేష్ వారి అనుచర వర్గం వసంత గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు వసంత పురం రమేష్ అనుచర వర్గం మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న అభివృద్ధిని ఆకర్షించి మరియు బిజెపి పార్టీ సిద్ధాంతాలు నచ్చి భారతీయ జనతా పార్టీలోకి చేరారు. వారికి మంత్రి ఆశీస్సులతో పాటు జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ సహాయ సహకారాలతో నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర ఆధ్వర్యంలో వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...... ఎన్డీఏ ప్రభుత్వంలో అమ్మకు వందనం అభినందనీయం, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి మేలు చేకూర్చేలా చంద్రబాబు నాయుడు మహోన్నతమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. వైసీపీ మాజీ శాసనసభ్యుడు కేతిరెడ్డి, జగన్ రెడ్డి స్కాములు చేసిన వాళ్లను గంజాయి తాగి పోలీసులను కొట్టిన వాళ్లను పరామర్శలకు వెళ్లి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, కారాగారాలు బాగు చేయాలని శ్రీరంగనీతులు చెబుతున్న కేతిరెడ్డి అతి తొందరలోనే జైలు గోడల మధ్య కూర్చోబెడతామని హెచ్చరించారు. సత్య కుమార్ యాదవ్ ట్యాంపరింగ్ వల్ల గెలిచాడని అసత్య ఆరోపణ చేస్తున్న కేతిరెడ్డి నీవు మరియు జగన్మోహన్ రెడ్డి 2019వ సంవత్సరంలో అలానే గెలిచారా? అని కేతిరెడ్డిని ప్రశ్నించాడు. మీ మాదిరి చిగిచెర్ల సొసైటీ భూముల కుంభకోణంలో 100 ఎకరాల పైన బినామీ పేర్లతో కాజేసిన ఘనత నీది కాదా, వీటిపై త్వరలోనే శాఖా పరమైన విచారణ ఎదురుకోక తప్పదని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజల నుంచి దోచుకుని... దాచుకునే విధంగా పరిపాలన సాగిందని, బలహీనవర్గాల ముద్దుబిడ్డ సత్య కుమార్ యాదవ్ అభివృద్ధి నచ్చే బిజెపిలోకి చేరికలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కూళ్ల బాగోగుల గురించి మాట్లాడే కేతిరెడ్డి మీ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన నాడు... నేడు అవినీతి గురించి చర్చకు సిద్ధమని అని అన్నారు. ధర్మవరం నియోజకవర్గం లో సత్య కుమార్ యాదవ్ గెలుపుకు చింతలపల్లి గ్రామస్తుల కృషి మరువలేనిదని, కేతిరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చే స్టోర్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించింది వాస్తవం కాదా! అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ను తరచుగా ఏక వచనంతో సంబోధిస్తున్న కేతిరెడ్డి వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన నీకే ఇంత ఉంటే అట్టడుగు స్థాయి నుంచి ఒక లారీ డ్రైవర్ కుమారుడుగా సామాన్య వ్యక్తిగా నీతి నిజాయితీగా రాజకీయాలు చేస్తూ దేశంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల మన్ననలు పొందుతున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సత్య కుమార్ యాదవ్ పేరును ఉచ్చరించడానికి కూడా నీకు అర్హత లేదు అని చింతలపల్లి లో జరిగిన భారతీయ జనతా పార్టీలో చేరికల కార్యక్రమంలో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పట్టణ అధ్యక్షుడు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఆకిలేటి వీరనారప్ప, మాజీ కౌన్సిలర్ నారప్ప, పోతుకుంట రాజు, రూరల్ బిజెపి కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యత కార్యక్రమాలను
# పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్




అనంతపురం, : జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్ మరియు తల్లికి వందనం పథకం, అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర కార్యక్రమం, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), పెన్షన్స్, అన్న క్యాంటీన్లు, ఫర్టిలైజర్స్, సీడ్స్, రెవెన్యూ సేవలు, ఆస్పత్రి సేవలు, మున్సిపల్ సేవలు, బియ్యం పంపిణీ, దీపం2 పథకం, ఏపీఎస్ఆర్టీసీ సేవలు, పంచాయతీ సేవలు, ఎలక్ట్రిసిటీ, ఇసుక, తదితర ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ఆయా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాస్థాయిలో లోతుగా దిగి ఎటువంటి సమస్యలు లేకుండా పథకాలు, కార్యక్రమాలను అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఈ విషయమై జిల్లాలోని నియోజకవర్గ ప్రత్యేక అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో నియోజకవర్గ ప్రత్యేక అధికారుల స్వయంగా పాల్గొనాలన్నారు. అన్నాక్యాంటీన్లను నెలకి ఒకటి చొప్పున తనిఖీ చేయాలని, అక్కడే భోజనం చేయాలన్నారు. జిల్లాలో ఫర్టిలైజర్స్, సీడ్స్ పంపిణీకి సంబంధించి రైతు సేవ కేంద్రాలను నెలకొకసారి తనిఖీ చేయాలని, రెవెన్యూ సేవలకు సంబంధించి వారానికి ఒకసారి ఒక పిజిఆర్ఎస్ సమస్యను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్వయంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి సేవలకు సంబంధించి నెలకు 1 పీహెచ్సీ, సిహెచ్సి, ఏరియా ఆసుపత్రులను, అర్బన్ ఆసుపత్రులను తనిఖీ చేయాలని సూచించారు. మున్సిపల్ సేవలకు సంబంధించి కమిషనర్ తో కలిసి నెలకు ఒకసారి తనిఖీ చేసి సూపర్వైజ్ చేయాలని, రేషన్ పంపిణీలో నెలకు ఒకసారి వ్యక్తిగతంగా హాజరు కావాలన్నారు. దీపం2 పథకం కింద ఏజెన్సీని, ఏపీఎస్ఆర్టీసీ బస్సును, పంచాయతీల పరిధిలోని సచివాలయాన్ని నెలకు ఒకసారి తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ కి సంబంధించి పిజిఆర్ఎస్ అర్జీదారుని సమస్యను నెలకు ఒకటి పరిష్కారం చేసేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్బ్యాక్ పెండింగ్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, కొంతమందికి ఈ పథకం కింద డబ్బులు రావడం ఇబ్బందిగా ఉందని, మదర్ ఈ కేవైసీ పెండింగ్ పూర్తి చేయాలన్నారు. అర్హత గల వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 21వ తేదీన పండుగ వాతావరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని, ఇందుకోసం పాఠశాలలు, కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో, పాలిటెక్నిక్, ఐటిసి కళాశాలలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో వెన్యూ నమోదు చేపట్టాలన్నారు. లీప్ యాప్ లో యోగాడే రిజిస్ట్రేషన్స్ చేయాలని, రిజిస్ట్రేషన్స్ 100 శాతం పూర్తి చేయాలని, అనుకున్న విధంగా రికార్డు సృష్టించేలా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చేవారి కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, తాగునీరు సరఫరా చేయాలన్నారు. ఇంటింటి వెరిఫికేషన్ వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో రోజుకు ఒక మండలంలోని ఒక సచివాలయ పరిధిలో వెళ్లి క్షేత్రస్థాయిలో తిరగాలని, అక్కడ స్వచ్ఛ ఆంధ్ర పనులు జరగకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, వచ్చే సోమవారం నుంచి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని డిపిఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర అమలుపై దృష్టి పెట్టాలన్నారు.

# పల్లకిలో పెళ్లికూతురు



నాకు ఎనిమిదేళ్లు ఉన్నప్పుడు ఒకేసారి మా దగ్గరి బంధువుల పెళ్లిళ్లు రెండు వచ్చాయి. అయితే.. రాయపర్తి పెళ్లి సందర్భంగా.. అమ్మ సందూక పోవడం, మళ్లీ దొరకడం గురించి చెప్పుకొన్నాం కదా! ఇప్పుడు మా మేనత్త కూతురి పెళ్లి ముచ్చట్లు.. మేం రాయపర్తి నుంచి వచ్చేసరికే ఇక్కడ ఇందిర వదిన పెళ్లి పనులు మొదలయ్యాయి. ఆడబిడ్డ కూతురి పెళ్లి కదా! మా అమ్మ కొంగు నడుముకు చుట్టి.. వెంటనే పెళ్లి పనుల్లో దిగింది. నాన్న అప్పటికే పూర్తి బిజీగా ఉన్నాడు. అత్తయ్య వాళ్లది బెంగుళూరు టైల్స్ ఇల్లే! అయినా అందంగా ఉండేది. ఇంటి ముందే పందిరి. ఓ పక్క జాజి తీగె, మరోపక్క మల్లె తీగె పాకి.. గుత్తులు గుత్తులుగా పూలుపూసి అందంగా ఉండేది. వదిన పెళ్లికోసం నాన్నే దగ్గరుండి తాటికమ్మలు కొట్టించి.. వాకిలంతా పందిళ్లు వేయించాడు. ఇంటి వెనుకకూడా మొత్తం పందిళ్లే వేసి.. కంది పొరకతో చుట్టూ గోడల్లాగా కట్టారు. వంటలకు వేరే దళ్లు కట్టించారు. వాగులోంచి ఇసుక తెప్పించి ఆ పందిళ్ల కిందే ఓ మూలగా పరిచి.. దాంట్లో వడ్ల గింజలు చల్లారు. రోజూ నీళ్లు చిలకరించడంతో ఆకుపచ్చని వరి మొలకలు వచ్చి.. అక్కడంతా చిన్న వరిచేనులాగా ఉండేది. ఆ ఇసుకలో పొడవునా పెద్ద మట్టికుండలు కొత్తవి తెప్పించి.. అందులో మంచినీళ్లు పోసి, పైన మట్టి కంచుళ్లు (మూతలు) పెట్టారు. అందులో నీళ్లు చల్లగా, తియ్యగా ఉండేవి. ఆ నీళ్లు తాగితే.. మళ్లీ దాహమే వేసేది కాదెందుకో!? ఆ నీళ్లలో ఎవరూ చేతులు పెట్టకుండా ఓ పొడవాటి అల్యూమినియం గంటెతో పోసుకునే ఏర్పాటు ఉండేది. మేము ఎవరమైనా వాటి దగ్గరగా వెళ్లామో.. "ఏయ్ పిల్లగాండ్లూ! ఆ నీళ్లల్ల చేతులు పెట్టి పాడు చెయ్యకుండి" అంటూ వంటచేసే అమ్మగారు పరిగెత్తుకొచ్చేది. విడిదింటికి పెళ్లివాళ్లు రాగానే.. ఆ నీళ్లతోనే నిమ్మకాయలతో షర్బత్ చేసి ఇచ్చారు. ఆ షర్బత్ రుచికి.. అబ్బో! ఇప్పటి ఏ కూల్ డ్రింకూ సరిపోదు. ఇక ఒకాయన నాలుగు రోజుల ముందే గులాబీ, పసుపు, లేత నీలం, తెలుపు, ఎరుపు, లేత ఆకుపచ్చ రంగు కాగితాలు తెచ్చి ఓ పెద్ద కత్తెరతో అందమైన డిజైన్లు కట్ చేసేవాడు. గోధుమపిండి ఉడకపెట్టి చేసిన లైతో.. దూలాలకూ, వాసాలకూ, చేరేడులకూ (గుమ్మాలకు) అతికించేవాడు. ఆయన కత్తెరను చకచకా తిప్పుతూ హంసలూ, నెమళ్లూ, ఏనుగులూ, ఆకులూ, పువ్వులూ.. ఇలా రకరకాల డిజైన్లు కత్తిరిస్తుంటే, మా క్రాఫ్ట్ సారు కంటే ఈయనే పెద్ద ఆర్టిస్టు అనిపించేది. పిల్లలమంతా ఆయన చుట్టూ కూర్చొని ఏది తెమ్మంటే అది తెచ్చిస్తూ ఉండేవాళ్లం. ఆ పెళ్లిలో ఒక సంఘటన నాకు బాగా గుర్తుంది. పల్లకీకి రకరకాల పూసల హారాలు వేలాడదీసి అందంగా తయారుచేశారు. పెళ్లి అయ్యాక పెళ్లికొడుకు అలిగి విడిదింటికి వెళ్లాడని చెప్పారు. మా వదినను ఫొటోలో గోదాదేవిలా బాగా తయారుచేసి, ఆ పల్లకిలో కూర్చోబెట్టి మోస్తూ తీసుకెళ్లారు. బోలెడు మంది ఆడవాళ్లు, మగవాళ్లు ఊరేగింపుగా బయల్దేరి విడిదింటికి వెళ్లారు. బ్యాండు వాళ్లు దసరా బుల్లోడు పాటలు వాయిస్తుంటే.. పిల్లలమంతా ఆ గుంపులోనే ఎలాగూ ఉంటాం కదా! అక్కడికి వెళ్లాక పెద్దవాళ్లు ఏవో జోకులు వేసుకుని నవ్వుకున్నారు. పెళ్లికొడుకు లేచి మాతోబాటు వచ్చేయబోతుంటే.. వాళ్ల వాళ్లంతా "లేదు.. లేదు.. అమ్మాయి ఒక పాట పాడాల్సిందే! అందాక లేచేదే లేదు" అన్నారు. ఇక పెళ్లికూతుర్ని కూచోబెట్టి అందరూ చుట్టూ చేరారు. "పాడు పాడు" అంటుంటే ఏం పాడుతుంది పాపం! అయితే.. కావాలనే పాడిందో, ఆ టైంకి ఏమీ గుర్తురాలేదో గానీ.. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఓ పాటైతే పాడింది. "చీకటిలో.. కారు చీకటిలో.. కాలమనే కడలిలో.. శోకమనే పడవలో.. ఏ దరికో.. ఏ దెసకో.." అంటూ సాగిందా పాట. విన్నవాళ్లంతా ఏమనాలో తెలియక.. అలాగే చూస్తుండి పోయారు. పెళ్లికొడుకు నవ్వుతూ చూస్తుంటే వాళ్ల వాళ్లెవరో.. "ఉంకో పాట పాడమ్మా! పెండ్లి కదా.. అటువంటి పాటలు పాడొద్దు. కొంచెం సంతోషపడే పాటపాడితే బాగుంటది" అన్నారు. దాంతో వదిన గొంతు సవరించుకుని.. "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా! రాజసాన ఏలరా!" అని పాడగానే అందరూ ముసిముసి నవ్వులు నవ్వుతూ మురిసిపోయారు. తరువాత మళ్లీ అందరూ పెళ్లికొడుకునూ, పెళ్లికూతురునూ పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపుతో పెళ్లింటికి తీసుకొచ్చాక భోజనాలు చేశారు. సాయంత్రం అప్పగింతలయ్యాక.. వదిన వెళ్లిపోతుంటే ఆడవాళ్లంతా బాగా ఏడ్చారు. ప్రతివాళ్లూ పెళ్లి కూతురు దగ్గరికి రావడం, ఆమెను కౌగలించుకుని.. "అత్తగారింటికి పోతున్నవా బిడ్డా!" అని ముక్కులు చీదుకుంటూ, కొంగుతో కళ్లు తుడుచుకుంటూ బిగ్గరగా ఏడవడం, పెళ్లి కూతురు కూడా వాళ్లతోబాటు ఏడవడం, ఇదంతా పెళ్లికొడుకు బిత్తరపోయి చూడటం. ఇప్పట్లా వధూవరులు పెళ్లిలోనే మాట్లాడుకోవడం అప్పుడుండేది కాదేమో మరి.. ఆయన కూడా పెళ్లికూతుర్ని ఊరుకుంచే ప్రయత్నమేదీ చేసినట్టు కనిపించలేదు. ఏదో విధంగా పెళ్లి కూతురు తనంత తానే దుఃఖాన్ని ఆపుకొని కొంచెం తేరుకునేసరికి.. పక్కింటి వాళ్లో, పాలు పోసేవాళ్లో, పిండిగిర్నీ వాళ్లో, కిరాణా కొట్టు వాళ్లో ఎవరో ఒకరు వచ్చి.. "పోతున్నవా తల్లీ!" అని మళ్లీ ఏడిపించడం.. పెళ్లి కూతురు ఏడ్చేసరికి "ఊకో అమ్మా.. ఆడిపుటుక పుట్టినాక తప్పుతదా! అత్తగారింటికి పోవలసిందే! ఇగ నీ చిన్నప్పటి ఆటలు, పాటలు అన్నీ బంద్. గా వాళ్లు ఎట్ల జెబితే గట్ల ఇనాలె!" అంటూ మళ్లీ రెచ్చగొట్టి ఏడిపించేది. మొత్తానికి పెళ్లి బృందం బస్సు ఎక్కి వెళ్లిపోయేటప్పుడు బ్యాండ్ వాళ్లు దసరా బుల్లోడులోని 'చేతిలో చెయ్యేసి చెప్పు బావా!' పాట పాడటం మాత్రం మర్చిపోలేదు.

# సొమ్ముల పెట్టె దొరికెరా..



నేను ఎనిమిదేళ్ల పిల్లగా ఉన్నప్పుడు మా కజిన్ పెళ్లికోసం రాయపర్తి వెళ్లాం. ఆ ప్రయాణంలోమా అమ్మ సందూక మిస్ అయ్యింది. బస్సు దిగేటప్పుడు అమ్మ బ్యాగు పట్టుకుని దిగితే.. పైనున్న పెట్టెను నర్సి తీసుకొచ్చాడట. ఇంటికి వచ్చాక తెలిసింది.. అది మనది కాదని. ఇక అందరూ నర్సిని.. "ఏంది పిలగా! గది తెల్వలేదా?! పదహారేండ్ల పిలగానివి. ఎందుకొచ్చినట్టు? పెట్టె సరిగ్గ దింపుకోవద్దా? గిప్పుడు చూడు, అండ్ల ఉన్నవి ఎవరు తెచ్చిస్తరు? నువ్వు తెస్తవా?" అని నేరం అతనిదేనని నిర్ధారించారు. "వాడెవడో వానిపెట్టె మీరు దింపుకోని ఇటు రాంగనే.. వాడుకూడా మజ్జల ఎక్కడ్నో దిగిపోతె అయిపాయె! మీరు ఎతికినా వాణ్ని ఎక్కడ దొరుకబడ్తరు?!" అని మరో అపశకున పక్షి అనడం.. ఇలా ఎవరికి తోచింది వాళు మొదలుపెట్టారు. దాంతో అమ్మకు బాగా ఏడుపు వచ్చింది. ఆ పెట్టెలోనే అమ్మ పట్టుచీరలు, మా కొత్త బట్టలతోబాటు నగలన్నీ ఉన్నాయి మరి. అంత నిస్సహాయతలోనూ.. "నర్సిగాడినేం అనకండి. వాణి తప్పేమున్నది. నేనే చూసుకుంటే అయిపోయేది" అన్నది. మా అత్తమ్మ వచ్చి కూడా ఏం చేయాలో ఏం చెప్పాలో తోచక.. "ఏం కాదులేవే శకుంతలా! నా బట్టలు కట్టుకుందువు. నువ్వు ముందుగాల మొహం కడుక్కోని చాయ్ తాగు" అన్నది. అక్కడున్న వాళ్లందరికీ మంచి టాపిక్ దొరికినట్టయి.. తమ తెలివితేటలతో రకరకాల ఊహాగానాలు చేసి చక్కటి స్క్రీన్‌ప్లేతో వివరించడం, చర్చించడం చేశారు. కాసేపటికి పెళ్లి కూతురు తండ్రి భద్రాద్రి మామయ్య (మేము ఆయన్ని రాయపర్తి మామయ్య అనేవాళ్లం) పెళ్లి పనుల్లో ఉన్నవాడల్లా వచ్చి.. "ఏం గాదు! నేను పొయ్యి ఎట్లనన్న వాణ్ని పట్టుకొని.. నీ పెట్టె నీకు తెచ్చిస్త! నువ్వు భయపడకు చెల్లే!" అని.. అందరితోటి "మీరంత చుట్టుచేరి దాన్ని ఏడిపిస్తున్నరా! ఏం గాదు, రేపు పొద్దున సూర్యుడు పొడిచే లోపల నేను తేకుంటె.. నా పేరు తీసి వేరే పేరు పెట్టుకుంట" అని అందర్నీ నవ్వించాడు.

వెంటనే తన పరపతిని ఉపయోగించి ఖమ్మంకు ట్రంక్‌కాల్ బుక్‌చేసి బస్‌స్టాండుకు ఆ బస్సులో పెట్టె సంగతి సమాచారం అందించాడు. పోలీసులకు కూడా చెప్పి ఉంచాడు. ఆ పెట్టెలో ఏమేం ఉన్నాయో అమ్మను అడిగితే.. అమ్మ ఆ బాధలో, కంగారులో వెంటనే ఏమీ చెప్పలేక పోయింది. దాంతో సూర్యం చిన్నాన్న (మా అమ్మకు మేనమామ కొడుకు.. కానీ, అక్కా %-% తమ్ముళ్లలా పెరిగారు) తనకు గుర్తున్నవన్నీ చెప్పాడు. మొత్తానికి మామయ్య తన కూతురు పెళ్లి ఆ మర్నాడు ఉన్నా, కొన్ని పనులు వేరేవాళ్లకు అప్పజెప్పి వెంటనే.. వీళ్లు తెచ్చిన సందూక తీసుకొని జీపులో బయల్దేరి ఖమ్మం వెళ్లాడు. అప్పటికే బస్సు ఖమ్మంలో ఆగగానే కంట్రోలర్ బస్సు దగ్గర రెడీగా ఉన్నాడట. మా పెట్టె తీసుకుని అతనెవరో దిగబోతుంటే ఆపి.. "ఈ పెట్టె గురించి తారుమారైందని కంప్లయింట్ ఒచ్చింది. మీరు కొంచెం సేపు ఆగండి" అన్నాడట. "ఎందుకైతది? ఈ సందూక నాదే!" అన్నాడట అతను. "అయితే అండ్ల ఏమున్నయో చెప్పండి! వేరేవాళ్లు గూడ ఒస్తున్రు. వాళ్లు ఒచ్చినంక వాండ్లనుగూడ అడుగుతం. మీ ఇద్దరి ముంగటనే పెట్టె పలగ్గొట్టి చూద్దాం. ఎవరు చెప్పింది కరెక్ట్ అయితె వాళ్లకు ఇచ్చేస్తం!" అన్నాడట కంట్రోలర్. ఆ ప్రయాణికుడు కొంచెంసేపు గునిసి.. "మొదలు వాళ్లు చెప్పనియ్యండి" అన్నాడట. ఈలోగా మామయ్య వెళ్లడం.. తను పట్టుకెళ్లిన లిస్టు ఇవ్వడం చేసేసరికి ఇద్దరు పోలీసులు కూడా వచ్చారట. అతడు మొదట తన దాంట్లో డబ్బు ఉందని అన్నాడు గానీ.. పోలీసులను చూసి మారు మాట్లాడకుండా తన పెట్టె తీసుకుని వెళ్లిపోయాడు. సహాయం చేసినందుకు వాళ్లకు మామయ్య దావత్ (ఇప్పటి రోజుల్లో ట్రీట్) ఇచ్చి.. ఆ మధ్యరాత్రి పెట్టె తీసుకుని విజయవంతంగా ఇంటికి వచ్చాడు. ఆ మర్నాడు మామయ్య.. "చూసిన్రా.. ఏడు సముద్రాల అవతల ఉన్నా సరే, సూర్యోదయం లోపల సందూక పట్టుకొని ఒస్తానన్నానా లేదా?! ఏం లాభం.. ఈ దేశపు మహారాజు అర్ధరాజ్యం, అందమైన రాజకుమారిని ఇస్తానని ఇంకా ఒస్తులేదేంది?!" అని తన సహజ ధోరణిలో అందర్నీ నవ్వించాడు. "చాలు.. సంబడం! బిడ్డ పెండ్లి చేసుకుంట అవ్వేం మాటలు?!" అని జానకి అత్తమ్మ చురచురా చూసింది. "లేకపోతే.. మా చెల్లెలి ఆభరణముల పేటిక పోవుటయా?! అదియునూ నేనుండగానే ?!" అని మామయ్య ఇంకా నవ్వాడు. పెళ్లిలో కూడా ఎవరో ఒకరు.. "నీ పెట్టె పోయిందటగద !" అని అమ్మను అడుగుతూనే ఉన్నారు. అమ్మ ఓపిగ్గా.. "అవును! పోయి భద్రాద్రి అన్నయ్య వల్ల దొరికింది" అని చెబుతూనే ఉంది. ఆ పెళ్లి మహా వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భోజనాల తాలూకూ ఆఖరి బంతి అయ్యేసరికి రాత్రి భోజనాల వేళయ్యి వండేవాళ్లు, వడ్డించేవాళ్లు తీరిక లేకుండా పని చేస్తూనే ఉన్నారని చెప్పుకొన్నారు. పిల్లలమంతా పెళ్లి కూతురైన మా వదిననూ, పెళ్లి కొడుకునూ, ఆ పెళ్లి తంతునూ చూస్తూనే ఉన్నాం తప్ప.. ఆటలాడుకోవడానికి కూడా వెళ్లలేదు. ఆ పెళ్లిలోనూ, ఆ తరువాత వారం రోజులకే మా ఊళ్లో జరిగిన మా మేనత్త కూతురి పెళ్లిలోనూ బ్యాండ్ వాళు మొత్తం 'దసరా బుల్లోడు' పాటలే వాయిస్తూ హొరెత్తిస్తుంటే.. వింతగా అనిపించింది.

# కాళేశ్వరాన్ని పునరుద్ధరిస్తేనే మనకు భవిష్యత్తు



మానవ మనుగడకు కావాల్సినవి ప్రధానంగా గాలి, నీరు.సకల జీవకోటికి ప్రాణాధారమైన నీటి కోసం దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాల మధ్య యుద్ధాలూ జరుగుతున్నాయి. ఆ నీటి కోసం జరిగిన ఉద్యమ ఫలితంగానే తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ చరిత్రను ఒకసారి పరికించి చూస్తే నాడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దుర్భరంగా ఉండే ది. ఒకవైపు కులవృత్తులు కనుమరుగైపోయి, మరోవైపు నీటి వసతి లేక రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారు. ఆకలి కేకలతో తెలంగాణలో బతుకలేక, చావలేక ఎన్నో కుటుంబాలు వలసెల్లిపోయాయి. కొంతమంది రైతులు ఉన్న ఊరిని, కన్న తల్లిని విడిచిపోలేక ఎడాపెడా బోర్లు వేసి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఒకప్పుడు తెలంగాణ అంటేనే కరువు.. రైతు ఆత్మహత్యలు.. వలసలకు కేరాఫ్ అడ్రస్. అలాంటి తెలంగాణ రూపురేఖలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పూర్తిగా మారిపోయాయి. నేడు చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భూగర్భ జలాలు పెరిగాయి. ఇదంతా కాళేశ్వరం పుణ్యం కాదా! తెలంగాణలో నేటికీ మెజారిటీ ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయానికి మూలమైన నీటి కోసం ఒక భారీ ప్రాజెక్టు నిర్మించడం తప్పా? అయినా తెలంగాణ ఉద్యమ నేపథ్యమే నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ నీళ్ల సమస్య స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి తెలంగాణకు జీవన్మరణ సమస్యలా తయారైంది. అలాంటి సమస్యను కేసీఆర్ తరిమికొట్టారు. తెలంగాణ ఏర్పాటుతో మన నిధులు మనకు దక్కాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో నీళ్లూ దక్కాయి. అయితే, ఈ ప్రాజెక్టుపై మొదటినుంచీ కొందరు విష ప్రచారం చేస్తుండటం హేయం. సాధారణంగా నీరు ఎక్కువగా ఎక్కడైతే లభ్యమవుతుందో అక్కడే ప్రాజెక్టులు నిర్మిస్తారు. నది జన్మస్థానం నుంచి ఎంత కిందికి వెళ్తే అంత నీటి లభ్యత ఉంటుందనేది జగమెరిగిన సత్యం. జన్మస్థానం నుంచి నది కిందికి పయనించే కొద్దీ ప్రవాహ మార్గంలో ఉపనదులు, వాగులు, వంకలు, కాలువలు, పాయలు కలుస్తుంటాయి. అందుకే డిజైన్‌ను మార్చి, ప్రస్తుత ప్రాంతంలో ప్రాజెక్టును కట్టాల్సి వచ్చింది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ బెనిఫిట్ రేషియో గురించి చూద్దాం. ఈ కాస్ట్ బెనిఫిట్ రేషియోను అసలు ఎలా చూడాలి? అసలు ఏ రంగంలో చూడాలి? మానవాళికి తాగునీరు అందించే విషయంలో చూడాలా? లేదా మానవ మనుగడకు అవసరమైన ఆహారాన్ని అందించే వ్యవసాయరంగానికి కావలసిన నీళ్లను ఇవ్వడంలో చూడాలా? పారిశ్రామికరంగానికి నీళ్లను అందించి, ఉద్యోగాలు కల్పించినందుకు చూడాలా? అసలు ఏ రంగంలో చూడాలి? ఈ విషయమై మేధావులకు అవగాహన లేకపోతే ఎలా? ఇంకా నేడు కొంతమంది కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. అదేమిటంటే.. ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినట్టయితే నేడు పంపుసెట్లు ఎందుకు పెరిగాయని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో పంపుసెట్లు గతంలో కంటే పెరిగాయనేది వాస్తవం. దానికి ప్రధాన కారణం భూగర్భజలాల పెరుగుదల, నాణ్యమైన విద్యుత్తు సరఫరా. భూగర్భజలాలు పెరగడానికి ప్రధాన కారణం కాళేశ్వరం. మరొక ప్రశ్న ఏమంటే.. గత ఖరీఫ్ సీజన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వాడకపోయినా రికార్డు స్థాయిలో వడ్లు పండాయని చెప్తున్నారు. అదే రికార్డు పంట గత రబీ సీజన్‌లో ఎందుకు పండలేదు. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను ఖరీఫ్ కంటే రబీ సీజన్‌లో ఎక్కువగా వాడుతాం. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే.. ఖరీఫ్‌లో వరి మాత్రమే ఎక్కువగా పండిస్తాం. అదే రబీ సీజన్‌లో వరితో పాటు అన్ని రకాల పంటలు పండిస్తాం. ఈ వాస్తవాలను గ్రహించాలి. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, మేధావులు కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలి. అర్ధసత్యాలు వల్లె వేయడం మాని కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు సమాయత్తం కావాలి. అప్పుడే తెలంగాణ రైతాంగానికి భవిష్యత్తు ఉంటుంది.

# పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు'



పట్టుగొమ్మలు'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుంచి రెండు లైన్ల రోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్టుగా ఉంటుంది. గత ఎనిమిదేండ్లుగా నా పరిశోధనలో ఈ గ్రామం అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ గ్రామం మత సామరస్యానికి పుట్టినిల్లు. ఈ గ్రామ జనాభా సుమారు 5,000, ఓటర్ల సంఖ్య సరిగ్గా 2400. సామాజిక వర్గాల వారీగా కుటుంబాలు ఎస్టీ: 5, ఎస్సీ: 230, బీసీ: 630, ఓసీ: 65, ముస్లిం మైనారిటీ: 40. ఈ గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 4,192 ఎకరాలు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 3,300 ఎకరాల భూమి ఉన్నది. ఒక కుమ్మరి సామాజిక వర్గం తప్ప అన్ని కులాల వారు, అన్ని మతాల వారున్నారు. ఇదీ స్థూలంగా ఆ గ్రామ స్వరూపం. ఆ ఊరి పేరు తునికి ఖల్సా, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. 1950, మే 21 వరకు ఈ గ్రామాన్ని తునికి అనే పేరుతో పిలిచేవారు. ఈ ప్రాంతంలో తునికి ఆకు (బీడీలు చేసే ఆకు) ఎక్కువగా లభించడంతో తునికి అనే పేరు వచ్చినట్టు చెప్తారు. ఖల్సా అనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా కలిగి ఉన్న భూములని అర్థం. ఈ గ్రామంలో ఇప్పటికి దాదాపు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. (ఖల్సా అంటే స్వచ్ఛమైనది.) 1950, మే 22 నుంచి ఈ గ్రామాన్ని తునికి ఖల్సాగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ గ్రామం చుట్టుపక్కల తునికి పేరుతో తునికి మక్త, తునికి బొల్లారం గ్రామాలున్నాయి. ఈ గ్రామం నెహ్రూ ఓఆర్ఆర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో, రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ అన్నిరకాల రాజకీయ పార్టీలున్నాయి. ఇక్కడి వ్యవసాయ భూములు స్థానికులకు 1,113 ఎకరాలు, స్థానికేతరులకు 1,203 ఎకరాలున్నాయి. భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534, భూమి లేని కుటుంబాల సంఖ్య 396. సామాజిక వర్గాల వారీగా భూమి ఉన్న కుటుంబాల వివరాలు: ఎస్టీ: 0, ఎస్సీ: 135, బీసీ: 363, ఓసీ: 36, మైనారిటీ: 25. ఇక్కడి ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడికి వంటిమామిడి కూరగాయల మార్కెట్ దగ్గరగా ఉండటంతో ఆధునిక పద్ధతిలో కూరగాయలు సాగుచేస్తారు. కూరగాయలు, ఆకుకూరలు, వరి, ఆలుగడ్డ ఇక్కడి ప్రధాన పంటలు. ప్రధాన సాగునీటి వసతి బోర్లు, చెరువు కుంటలు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో ఇక్కడ భూగర్భ జలాలు పెరిగాయి. కూరగాయలు పండించడంతో ఇక్కడ రైతు, రైతు కూలీలకు నిత్యం పని దొరుకుతున్నది. రైతులకు, రైతు కూలీలకు చేతిలో ఎప్పుడూ డబ్బులుంటాయి. సుమారు 32 జతల ఎడ్లు, 46 ట్రాక్టర్లు, 19 ట్రాలీ ఆటోలు, 5 ప్యాసింజర్ ఆటోలు, 21 కార్లు, దాదాపు ప్రతి ఇంటికి ఒక సైకిల్ మోటార్ ఉన్నాయి. చాలామందికి పాలిచ్చే బర్రెలున్నాయి. 80 శాతం మంది అక్షరాస్యులే. ఇంత పెద్ద గ్రామంలో ఒక హొటల్, ఒక స్వీట్‌షాప్, ఐదు బెల్ట్ షాపులు మాత్రమే ఉన్నాయి. యువత కూడా వ్యవసాయం పనులు, రకరకాల కంపెనీలలో ఎవరి పనులకు వారు వెళ్లిపోవడం మూలంగా ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నది. ఇక్కడి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నది. తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. రెండు కుటుంబాలు మినహా దాదాపు అన్ని కుటుంబాలు వారి స్తోమతకు తగ్గట్టుగా అవసరాలు తీర్చుకునే స్థితిలో ఉన్నారు. ఇక్కడ పంచాయితీలు చాలా తక్కువ. చిన్న, చిన్న పంచాయితీలను కూడా గ్రామ పరిధిలో పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ వరకు ఈ గ్రామస్థులు పోరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల వరకే, ఎన్నికల తెల్లారి చాలా ఆత్మీయంగా కలిసి ఉంటారు. ఈ గ్రామం వర్గల్ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామ పంచాయతీలో 12 వార్డులున్నాయి. గ్రామ పంచాయతీలో 9 మంది సిబ్బంది పనిచేస్తారు. ఒక ట్రాక్టర్ ఉన్నది. గ్రామం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటుంది. ఐదు వాటర్ ట్యాంకులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ, వంటగ్యాస్ కనెక్షన్ ఉన్నది. వ్యక్తిగత మరుగుదొడ్లున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఆర్‌సీసీ ఇండ్లున్నాయి. ఈ ఊరు మాంసం విక్రయాలకు పేరుగాంచింది. గ్రామంలోని ప్రతి వీధికి సూచిక బోర్డులను ఏర్పాటుచేశారు. పార్కు, పార్కులో తెలంగాణ తల్లి, బతుకమ్మ విగ్రహాలు, జాతీయ జెండా ఉన్నది. గ్రామంలో చాలామంది జాతీయ నాయకుల విగ్రహాలున్నాయి. ఈ గ్రామంలో నూతన పంచాయతీ భవనం, జాతీయ బ్యాంకు, కరెంటు సబ్‌స్టేషన్, శ్మశానవాటిక, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, రైతువేదిక, గ్రామ దేవతలు, అన్ని కులాలకు చెందిన పెద్ద పెద్ద దేవుని గుళ్లు, మసీదులున్నాయి. ఏటా ఏదో ఒక కులంవారు వారి వారి కులదేవతలకు పెద్ద ఎత్తున పండుగలు చేస్తారు. ఊరు నిండా సిమెంట్ రోడ్లు. గత ప్రభుత్వంలో 98 డబుల్ బెడ్‌రూంలు కట్టి అర్హులకు అందజేశారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా/ చేయూత పింఛన్ల వంటి పథకాలతో పాటు వృద్ధాప్య పింఛన్లు 179, వితంతు పింఛన్లు 184, వికలాంగుల పింఛన్లు 36, బీడీ వర్కర్స్ పింఛన్ 18, ఒంటరి మహిళల పింఛన్లు 9 మందికి వస్తున్నది. అటు వ్యవసాయం, ఇటు కంపెనీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల మూలంగా ప్రజల చేతిలో డబ్బులాడుతున్నాయి. గత ఎనిమిదేండ్ల నా పరిశోధనలో ఈ గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉన్నది. గత పదేండ్లుగా ఒక రైతు, ఇద్దరు రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం ఒక ఎకరా భూమి ధర రూ. ఒక కోటి పైన పలుకుతున్నది. పనిలో, సమష్టి నిర్ణయాలలో, గ్రామాభివృద్ధిలో ఈ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

# ప్రజల ప్రాణాలతో 'రసాయన' చెలగాటం



బ్రెజిల్‌లో జూన్ 3వ తేదీన 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంలో వాతావరణ సంక్షోభంపై జరిగిన సెమినార్‌లో భారత్ తరపున ఎంపీ బైరెడ్డి శబరి అద్భుతంగా ప్రసంగించారు. 1970లో చిప్కో ఉద్యమాన్ని ప్రపంచం ముందుంచి, పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ చేస్తున్న కృషిని బ్రిక్స్ దేశాలకు వివరించారు. కానీ, ఆమె ప్రసంగానికి కొన్ని గంటల ముందు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి పాల్పడింది. బహుశా ఈ ఘటన గురించి తెలిసి ఉంటే, ఆమె అలా ప్రసంగించేవారు కాదు. పర్యావరణం కాలుష్య భరితంగా మారుతున్న ప్రస్తుత కాలంలో వినాశనానికి దారితీస్తున్న అంశాలపై చర్చించుకోవాల్సిన బాధ్యత ఆరోగ్యవంతమైన జీవన మనుగడను కోరుకునేవారిపై ఉన్నది. చట్టాలను రూపొందించే స్థానాల్లోకి పారిశ్రామికవేత్తలు రావడంతో పర్యావరణ చట్టాలు వారికి చుట్టాలుగా మారిపోయాయి. అభివృద్ధి మాటున జరుగుతున్న పర్యావరణ విధ్వంసం గురించి తెలుసుకోకపోతే సకల జీవరాశుల భవిష్యత్తు తరాలను ప్రమాదంలోకి నెట్టినవారవుతాం. అభివృద్ధికి నోచుకోని,ఆర్థికంగా, విజ్ఞానపరంగా వెనుకబడిన ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఎప్పుడూ ఉంటుంది. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు, ఏపీలోని కర్నూల్ జిల్లాల పరిధిలో ఉన్న తుంగభద్ర, కృష్ణా నదుల తీరం వెంట ఫ్యాక్టరీలను నెలకొల్పుతూ పాలకులే పర్యావరణ పరిరక్షణ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకుల అవతారమెత్తడంతో పర్యావరణం మరింత ప్రమాదంలోకి జారుకుంటున్నది. తమ అభిప్రాయాలనే ప్రజాభిప్రాయాలుగా పోలీసుల పహారాలో వారు తీర్మానాలు చేసుకుంటున్నారు. భవిష్యత్తు తరాలకు మేలైన సమాజం కోసం గొంతెత్తే వారిని అభివృద్ధి నిరోధకులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా పాలకులు చిత్రీకరిస్తున్నారు.

గద్వాల జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ కొన్ని నెలలుగా అక్కడి రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కానీ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు అర్ధరాత్రి స్వరాష్ట్ర కలలను ఛిద్రం చేస్తూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకున్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు నిషేధించిన పీఎఫ్‌వోఏ రసాయనం ఉత్పత్తిని చేపట్టవద్దంటూ అభిప్రాయాన్ని చెప్పేందుకు వెళ్లిన ప్రజలపై, ప్రజాసంఘాల నాయకులపై కర్నూల్ జిల్లా తుంగభద్ర నది ఒడ్డున రాజకీయ నాయకుడిగా మారిన పారిశ్రామికవేత్త దాడి చేయించారు. పర్యావరణ పరిరక్షణకు కాపలా ఉండాల్సిన నాయకులే కాలుష్య సమాజం కోసం పాకులాడుతుండటం దురదృష్టకరం. ఫ్యాక్టరీల ఏర్పాటుతో కొంత మేర ఆస్తి నష్టం జరిగినా.. నీరు, వ్యవసాయ భూమి లభ్యత తగ్గినా పర్వాలేదు. కానీ, తమ మనుగడే ప్రమాదంలో పడితే, భవిష్యత్తు తరాల ఉనికే ప్రశ్నార్థకంగా మారితే ప్రజలు కచ్చితంగా ఆందోళనలు చేస్తారు, చేయాలి కూడా. గద్వాల జిల్లా, కర్నూల్ జిల్లాల్లో ఏర్పాటుచేసే లేదా విస్తరించే ఫ్యాక్టరీల మూలంగా ఆ ప్రాంతాలకే నష్టం జరుగుతుందని అనుకోవడం పొరపాటే. ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల వాయు కాలుష్యంతో పాటు నేల, నీటి కాలుష్యం జరుగుతుంది. శ్వాసకోశ, చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా పంటల దిగుబడి తగ్గిపోతుంది. నాణ్యత దెబ్బతింటుంది.

పాలమూరు గ్రామాల్లో వ్యవసాయమే ప్రధాన వనరు. రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తే పాలమూరు జిల్లా మళ్లీ వలసలమయం అవుతుంది. కర్నూల్ జిల్లా నది ఒడ్డున విస్తరించాలని చూస్తున్న ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే రసాయనాల మూలంగా పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందని నిపుణులు ఇప్పటికే ధ్రువీకరించారు. పీటీఎఫ్ఈ ఉత్పత్తిలో వాడే పీఎఫ్ఏఎస్(పర్- పాలీఫ్లోరోఅల్కైల్) రసాయనాలు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తాయి. పీఎఫ్‌వోఏ వంటి హానికరమైన పదార్థాలను ఇవి విడుదల చేస్తాయి. పీఎఫ్‌వోఏ వాతావరణంలో సులభంగా కలిసిపోతుంది. అంతేకాదు, వాతావరణం నుంచి అంత త్వరగా తొలగిపోదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ సంస్థ ఈ రసాయనాన్ని క్యాన్సర్ కారకంగా వర్గీకరించింది. ఫ్యాక్టరీ యాజమాని ప్రభుత్వంలో భాగస్వామి కావడంతో పర్యావరణ ఉల్లంఘనలు యథేచ్ఛగా జరిగే ఆస్కారం ఉంటుంది. వరదలు వచ్చినప్పుడు రసాయన వ్యర్థాలు నదిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే కర్నూల్ జిల్లాతోపాటు జోగులాంబ జిల్లాలోని అలంపూర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ ప్రాంతాలు భవిష్యత్తు లో క్యాన్సర్ ప్రభావిత ప్రాంతాలుగా మారుతాయి. ఈ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణలోని నదీ తీర ప్రాంతాలకే ఎక్కువ నష్టం జరుగుతుంది.

పీఎఫ్‌వోఏ రసాయనం మూలంగా సంభవించే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించిన చాలా దేశాలు దీన్ని నిషేధించాయి. 2014లో అమెరికా, 2020లో యురోపియన్ యూనియన్ దీన్ని పూర్తిగా నిషేధించాయి. కానీ, మన దేశంలో, మన రాష్ట్ర సరిహద్దులోని తుంగభద్ర తీరం వెంబడి మాత్రం ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా రసాయనాల ఉత్పత్తికి పూనుకున్నారు. మే 14న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో అక్కడి ప్రజాసంఘాల నాయకులపై దాడి జరిగింది. దీంతో కర్నూల్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన బాటపట్టారు. కానీ, తెలంగాణ ప్రభుత్వంలో మాత్రం చలనం లేదు. అమయాక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్య కారక రసాయనాలపై విచారణ చేపట్టాలి. అంతేకాదు గద్వాల జిల్లాలో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఇథనాల్ ఫ్యాక్టరీ మూలంగా కలిగే నష్టాలపై రైతులు, ప్రజాభిప్రాయాలను

# రాత్రిళ్లు చేతులు, కాళ్లలో మంటగా అనిపిస్తోందా?

# - యూరిక్ యాసిడ్ పెరిగితే ఏం జరుగుతుందో తెలుసా?

**తరచూ వేధించే యూరిక్ యాసిడ్? సమస్య - నిపుణులు ఏం చెప్తున్నారంటే!**



యూరిక్ యాసిడ్ అనేది శరీరంలో ఉండే ఒక వ్యర్థ పదార్థం. మనం తినే ఆహారంలో ఉండే 'ప్యూరిన్స్' అనే రసాయనాలను శరీరం విచ్ఛిన్నం చేసినప్పుడు ఇది ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా, యూరిక్ యాసిడ్ రక్తంలో కరిగి మూత్రపిండాల వడపోత తర్వాత మూత్రం ద్వారా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ, అది ఎక్కువగా ఉన్నప్పుడు లేదా మూత్రపిండాలు దానిని సమర్థవంతంగా బయటకు పంపలేనప్పుడు శరీరంలో యూరిక్ యాసిడ్ పేరుకుపోవడం ప్రారంభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. చివరికి ఇది కీళ్లు, కణజాలాల చుట్టూ సూది లాంటి స్ఫటికాలను ఏర్పరుస్తుందని, అంతేకాకుండా వాపు, నొప్పి, గౌట్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు. తరచుగా పట్టించుకొని ఈ సమస్య చేతులు, కాళ్లలతో పాటు ఇతర అవయవాలను ఎలా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం!

కీళ్ల నొప్పులు

కీళ్ల నొప్పులు, వాపు (గౌట్): అధిక యూరిక్ యాసిడ్ వారిలో అత్యంత సాధారణ లక్షణాల్లో ఒకటని నిపుణులు చెబుతున్నారు. బొటనవేలులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి కలుగుతుందని పేర్కొన్నారు. తరచుగా కాలి బొటనవేలు మొదట ప్రభావితమవుతుందనీ, అంతేకాకుండా మోకాలు, మోచేతులు, చేతి మణికట్టు, వేళ్ల కీళ్లు కూడా ప్రభావితం కావచ్చనని తెలిపారు. ఇలాంటి నొప్పి తరచుగా ఉదయం లేదా విశ్రాంతి తర్వాత తీవ్రమవుతుందని పేర్కొన్నారు. ప్రభావిత కీలు లేదా కీళ్ళు వాపు, మృదువుగా, వెచ్చగా, ఎరుపుగా మారుతాయని అధ్యయనంలో పేర్కొంది.

"మూడు అడుగులతో షుగర్ కంట్రోల్"?! - స్పష్టంగా వెల్లడించిన ఆయుర్వేదం



### కిడ్నీలో రాళ్లు

తిమ్మిరి లేదా జలదరింపు : అధిక యూరిక్ ఆమ్లం కీళ్లను ప్రభావితం చేయడమే కాకుండా, వాటి చుట్టూ ఉన్న నరాలను కూడా చికాకు పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కాళ్లు, చేతుల్లో సూదులతో గుచ్చుతున్న అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ లక్షణాలు సాధారణంగా రాత్రి సమయంలో కనిపిస్తాయని, ఈ సమస్య నిద్రకు అంతరాయం కలిగించవచ్చనని పేర్కొన్నారు.

చర్మం కింద నోడ్యూల్స్ : యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలా కాలం పాటు ఎక్కువగా ఉండటంతో కొంతమందికి టోఫీ అనే గట్టి గడ్డలు లేదా నోడ్యూల్స్ ఏర్పడతాయని నిపుణులు చెబుతున్నారు. టోఫస్ అంటే సూది ఆకారపు స్ఫటికాలు పేరుకుపోవడం, దీని వలన చర్మం కింద, కీళ్లలో, ఇతర అవయవాలలో గట్టి గడ్డలు ఏర్పడతాయని అధ్యయనంలో పేర్కొంది. ఈ టోఫీలు పెద్దగా మారితే అసౌకర్యం, నొప్పి, కీళ్ల వైకల్యానికి దారితీస్తాయట.

### అరచేతుల్లో మంట

పాదాలు లేదా అరచేతుల్లో మంట : అధిక యూరిక్ యాసిడ్ ఉన్న కొందరిలో అరికాళ్లులో లేదా అరచేతుల్లో నిరంతరం మండుతున్న అనుభూతి కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇది నరాల సమస్య లేదా దయాబెటిస్ వంటి ఇతర పరిస్థితులతో ముడిపడి ఉండవచ్చని తెలిపారు. సమస్య ఏదైనా సంబంధిత డాక్టర్లు సంప్రదించి సలహా తీసుకోవడం మంచిదని పేర్కొన్నారు. కిడ్నీలో రాళ్లు : అధిక యూరిక్ యాసిడ్ మూత్రపిండాల్లో స్ఫటికాలుగా మారి రాళ్లను ఏర్పరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రాళ్ల వల్ల నడుము వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి వస్తుందని, అంతేకాకుండా మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట లేదా నొప్పిగా ఉంటుందని తెలిపారు. యూరిక్ యాసిడ్ పదునైన స్ఫటికాలుగా కలిసిపోతుందని, ఈ స్ఫటికాలు కీళ్లలో స్థిరపడి గౌట్ అనే బాధాకరమైన అర్థరైటిస్‌కు కారణమవుతుందని అధ్యయనంలో పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ డ్రింక్స్?తో 'కిడ్నీ'లకు ముప్పు!

# - దూరంగా ఉండాలంటున్న నిపుణులు

**కిడ్నీసమస్యలతో బాధ పడుతున్నారా? - ఈ పానీయాలకు దూరంగా ఉండాలట!**



కిడ్నీలు శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థ పదార్థాలను తొలగించి, శరీరంలో నీరు, ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. కానీ, చాలామంది గుండె, ఊపిరితిత్తులు, కాలేయ ఆరోగ్య విషయంలో తీసుకున్నా జాగ్రత్తలు, మూత్రపిండాల విషయానికి వచ్చే సరికి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఫలితంగా కిడ్నీ సమస్యలు, రాళ్లు సహా ఇతర సమస్యల బారిన పడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూత్రపిండాలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. ముఖ్యంగా కొన్ని పానీయాలు మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపతాయని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! కార్బోనేటేడ్ పానీయాలు : సోడా లేదా కూల్ డ్రింక్స్?లో అధిక చక్కెర, ఫాస్ఫోరిక్ యాసిడ్, కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ఫోరిక్ యాసిడ్ కిడ్నీల పనితీరును ప్రభావితం చేయడంతో పాటు రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా డార్క్ కోలాను రుచి, సంరక్షణ కోసం ఫాస్ఫోరిక్ ఆమ్లంతో తయారు చేస్తారని, ఇది మూత్రపిండాలకు హాని కలిగించవచ్చనని అధ్యయనంలో పేర్కొంది.

### కార్బోనేటేడ్ పానీయాలు

%చీన్‌అశీఖుశ్రీ ాఱఎతీఖతీఎ శీట వీవసఱఅఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది.

### ఆల్కహాల్



అంతేకాకుండా ఇవి క్రమం తప్పకుండా తాగడం వల్ల మూత్రపిండాల్లో గ్లోమెరులర్ పనితీరుకు హాని కలిగిచడంతో పాటు ఒబెసిటీ, ఇన్సులనిన్ నిరోధకత ప్రమాదాన్నిపెంచుతుందని ఈ రెండూ దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులకు ప్రధాన కారణామని నిపుణులు వివరించారు.

### "మూడు అడుగులతో షుగర్ కంట్రోల్"?! - స్పష్టంగా వెల్లడించిన ఆయుర్వేదం

ఆల్కహాల్ : అధికంగా మద్యం సేవించడం వల్ల అధిక రక్తపోటు, కాలేయ వ్యాధి, కిడ్నీలు దెబ్బతినడానికి దారితీస్తుందని అనేక అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిచడంతో పాటు రక్తపోటును పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కాలక్రమేణా మూత్రపిండాల పనితీరును తగ్గిస్తుందని పేర్కొన్నారు. అధికంగా మద్యం సేవించడం వల్ల శరీరం డీహైడ్రేషన్?కు కూడా దారితీస్తుందని, ఇది మూత్రపిండాలకు హానికరమని హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక మద్యపానం మూత్రపిండాలపై మరింత హానికరమైన ప్రభావాలను చూపుతుందని



ఎనర్జీ డ్రింక్స్ : ఇవి తాత్కాలికంగా శక్తిని పెంచినప్పటికీ, అవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయని నిపుణులు చెబుతున్నారు. అధిక స్థాయిలో కెఫిన్ తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుందని, ఇది మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగిస్తుందని తెలిపారు. ఎనర్జీ డ్రింక్స్ లో అధిక కెఫిన్ తో పాటు చక్కెర, ఇతర ఉత్తేజపరిచే పదార్థాలు ఉంటాయని ఇవి మూత్రపిండాలపై మరింత భారం పడేలా చేస్తాయని పేర్కొన్నారు.

### ఎనర్జీ డ్రింక్స్

పండ్ల రసాలు : కిడ్నీల ఆరోగ్యంపై పండ్ల రసాల ప్రభావం సానుకూలంగా, ప్రతికూలంగా ఉంటుందంటున్నారు నిపుణులు. కొన్ని పండ్ల రసాలు శరీరానికి అవసరమైన పోషకాలు వంటి ప్రయోజనాలు అందిస్తున్నాయని, కానీ ప్యాక్ చేసిన జ్యూస్?లలో, ఫ్రూట్స్ షాప్?లోని పండ్ల రసాల్లో సహజ చక్కెరతో పాటు అదనపు షుగర్ కంటెంట్ ఉంటుందని పేర్కొన్నారు. అధికంగా షుగర్ కంటెంట్ తీసుకోవడం వల్ల మూత్రపిండాలకు హాని కలుగుతుందని, సాధ్యమైనంత వరకు తాజాగా ఇంట్లో తయారుచేసిన పండ్లరసాలు లేదా పండ్లు తినడం మంచిదని సూచిస్తున్నారు.

### పండ్ల రసాలు

స్పోర్ట్స్ డ్రింక్స్ : వీటిలో సోడియం, పొటాషియం వంటి అధిక ఎలక్ట్రోలైట్స్ అనేవి మూత్రపిండాలకు సాధారణ వడపోత, నియంత్రణ విధులకు అంతరాయం కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలాంటివి సాధారణ వ్యక్తులు వ్యాయామం తర్వాత వీటిని తీసుకోవడం మంచిదే కావచ్చు, కానీ కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఇలాంటివి తీసుకోవడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయిలు పెరిగి ఇతర సమస్యలు తలెత్తవచ్చనని పేర్కొన్నారు. తగినంత నీరు తాగకపోవడం: తగినంత నీరు తాగకపోవడం మూత్రపిండాలకు చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి సరిపడా నీరు లేకపోతే మూత్రపిండాలు వ్యర్థ పదార్థాలను సరిగ్గా వడపోయలేవు, ఇది డీహైడ్రేషన్, మూత్రపిండాల సమస్యలకు దారితీస్తుందని వివరించారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఫ్యాటీ లివర్ కారణంగా 'గుండెకు ముప్పు' ఉంటుందా?

## - నిపుణులు ఏం చెబుతున్నారంటే!



-ప్రతి నలుగురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ సమస్య - శరీరంలోని మిగతా భాగాలపైన కూడా ప్రభావమట!

చాలా మంది ఎదుర్కొంటున్న అత్యంత సాధారణ వ్యాధుల్లో ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఒకటి. ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరికి ఈ సమస్య ఉందని, ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి ముప్పు రోజురోజుకీ పెరుగుతోందని నిపుణులు అంటున్నారు. కదలికలు లేని జీవనశైలి, అనారోగ్యకర ఆహార అలవాట్లు, అధిక మోతాదులో మద్యం తీసుకోవడం, ఒబెసిటీ, డయాబెటిస్? వంటివి ఫ్యాటీ లివర్?కు కారణమని చెబుతున్నారు. ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ నిశ్శబ్దంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ వ్యాధి వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

### ఫ్యాటీ లివర్

ఫ్యాటీ లివర్ అనేది కాలేయంలో కొవ్వు అధికంగా పేరుకుపోయే పరిస్థితి అని నిపుణులు చెబుతున్నారు. కాలేయంలో కొద్ది మొత్తంలో కొవ్వు ఉండటం సాధారణమే, కానీ అది కాలేయ బరువులో 5-10% మించి పేరుకుపోతే ఫ్యాటీ లివర్ సమస్య బారిన పడతారని పేర్కొంటున్నారు. ఈ సమస్య కేవలం కాలేయానికి మాత్రమే పరిమితం కాకుండా శరీరంలోని ఇతర ముఖ్యమైన అవయవాలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని, కొన్నిసార్లు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

మందులు వేసుకోకుండానే కంట్రోల్ అవుతుందా? - అధ్యయనాలు ఏం చెప్తున్నాయంటే!

### గుండె జబ్బులు

గుండె జబ్బులు : ఫ్యాటీ లివర్ ఉన్నవారికి గుండె జబ్బులు, గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఒబెసిటీ, డయాబెటిస్, హైబీపీ, అధిక కొలెస్ట్రాల్ వంటి ఒకే రకమైన ప్రమాద కారకాలను కలిగి ఉంటాయని పేర్కొంటున్నారు. ఆల్కహాల్ వల్ల కాకుండా కాలేయంలో అసాధారణంగా కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె ఆగిపోయే ప్రమాదం ఉందని అధ్యయనంలో తేలింది. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఇన్సులిన్ నిరోధకత, ఊబకాయం, డయాబెటిస్ మెల్లిటస్‌తో దగ్గరి సంబంధం కలిగి ఉంటుందని, ఇవన్నీ హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయని పేర్కొంది.

### మెదడుజి

మెదడు : ఫ్యాటీ లివర్ మరింత తీవ్రంగా మారి సిర్రోసిస్‌కు దారితీస్తే, కాలేయం రక్తం నుంచి విష పదార్థాలను సమర్థవంతంగా తొలగించలేదని నిపుణులు చెబుతున్నారు. ఈ విష పదార్థాలు మెదడుకు చేరుకుని హెపాటిక్ ఎన్సెఫలోపతికి కారణమవుతాయని, దీనివల్ల గందరగోళం, జ్ఞాపకశక్తి మందగించడం, స్పష్టంగా మాట్లాడలేకపోవడం లాంటి ఇబ్బందులు వస్తాయని వివరిస్తున్నారు. పొత్తికడుపు : ఈ డిసీజ్ వల్ల పొత్తికడుపు నీటిని నిలుపుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా కాలేయంలోని రక్తనాళాల్లో వాపు, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. రక్తనాళాల నుంచి వచ్చే ద్రవం పొత్తికడుపులో పేరుకుపోయి వాపు, నొప్పికి కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### టైప్ 2 డయాబెటిస్

టైప్ 2 డయాబెటిస్ : నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఇన్సులిన్ నిరోధకతతో ముడిపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించవని, ఈ పరిస్థితి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందని పేర్కొంటున్నారు. కొవ్వు కాలేయం వల్ల కలిగే సమస్యల్లో టైప్ 2 డయాబెటిస్ ఒకటని పేర్కొంది. పాదాలు : ఈ డిసీజ్?తో బాధపడుతున్న వారిలో పాదాల వాపు ప్రధానంగా కనిపించే సమస్య అని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రమైన దశకు చేరుకున్నప్పుడు లేదా దానితో సంబంధం ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు పాదాలకు వాపు, తిమ్మిర్లు, నొప్పి, పుండ్లు, ఇతర ఇబ్బందులు కలగవచ్చనని సూచిస్తున్నారు. 30 శాతం కొవ్వు ఉంటే : అల్ట్రాసౌండ్?లో ఫ్యాటీ లివర్ సమస్య బయటపడిందంటే, అప్పటికే కాలేయంలో 30శాతం కొవ్వు ఉన్నట్లు అర్థం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కాలేయంలో కొవ్వు చేరేకొద్దీ, దాని పనితీరు మందగించి ఇతర జీవక్రియల సమస్యలకు కారణమవుతుందని సూచిస్తున్నారు. అంతేకాకుండా కాలేయంలో కొవ్వు ఉంటే ధమనుల్లోనూ కొవ్వు చేరుతుందని, ఇది గుండెపోటుకు పరోక్షంగా కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com